22-04-2025
మంగళవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM

ప్రభాత

జయభేరి

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 209 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



...మిగతాది 2 లో

# కొత్త అధ్యాయానికి ఇది నాంది

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణలో మరొక మైలురాయిగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్‌లో జరిగిన వరల్డ్ ఎక్స్‌పో 2025 వేదికగా రాష్ట్ర పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన ప్రతిష్ఠాత్మక ఎక్స్‌పో 2025లో ముఖ్యమంత్రి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భాగస్వామిగా పాల్గొంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమయ్యారు. పెట్టుబడులకు రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను వారితో సుదీర్ఘంగా చర్చించారు.

వరల్డ్ ఎక్స్‌పో 2025లో భారతదేశం నుంచి మొట్టమొదటిగా పాల్గొన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఇది గర్వకారణమని తెలిపారు. తెలంగాణ – జపాన్ మధ్య ఉన్న చారిత్రక స్నేహ బంధాన్ని దీర్ఘకాలిక భాగస్వామ్యంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్తు ప్రణాళికలను రూపుదిద్దుకునే దిశగా కలిసి పనిచేయాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన పాలన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణకు పెట్టుబడులకు ఆకర్షణగా నిలుస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# వివాదాల స్మిత.. సబర్వాల్



✍ జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 21:

కెసిఆర్ హయాంలో చక్రం తిప్పిన స్మితా సబర్వాల్.... ఆ తర్వాత లూప్ లైన్ లో పడిన కూడా ఎక్కడ తగ్గడం లేదు. మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించే ఊపులో ఉన్న స్మిత కి ఇటీవల తిరిగి రేవంత్ సర్కార్ ఫోకల్ పోస్టు కేటాయించింది. ఇచ్చిన పనిపై కంటే ఎక్స్ట్రా కర్రిక్యులర్ యాక్టివిటీస్ తో... స్మిత.. కోరి వివాదాలు తెచ్చుకుంటున్నారూ. కొన్నిసార్లు వివాదాలే ఆమెను చుట్టుముడుతున్నాయి. తెలంగాణ సీనియర్ ఐఏఎస్ లో అందరికంటే ఎక్కువగా స్మిత సోషల్ మీడియాను వాడుతుంటారు. అంతేకాదు తనని తాను చాలా పెద్ద ఇంటలెక్చువల్, ఎంపవార్డ్ ఉమెన్ గా ఎక్కడ వీలైతే అక్కడ ఎస్టాబ్లిష్ చేసుకుంటూ ఉంటారు. ఇటీవల ఆమె ఓ ఎక్స్ మెసేజ్‌కు రియాక్ట్ అవడం పోలీసు

...మిగతాది 2 లో

# పోలీస్ స్టేషన్‌కు శ్రీరెడ్డి

### చంద్రబాబు, పవన్ మీద కామెంట్స్ కేసులో నోటీసులు



✍ జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 21:

శ్రీ రెడ్డి  కెరీర్ మొదలైంది టీవీ ప్రజెంటర్ కింద! ఆ తర్వాత సినిమాల్లో నటిగా ఎంట్రీ ఇచ్చారు. అయితే... సినిమాల కంటే ఫిలిం ఛాంబర్ ముందు నగ్న ప్రదర్శనతో పాటు సోషల్ మీడియాలో తెలుగు దేశం, జనసేనపై, ఆయా పార్టీల అధినేతలపై చేసిన కామెంట్స్ ద్వారా ఎక్కువ పాపులర్ అయ్యారు. వైసీపీ అండ చూసుకుని ఆవిడ చేసిన కామెంట్స్ ఇప్పుడు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కేలా చేశాయి. ఏపీలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ అధికారంలో ఉన్న కాలంలో విపక్షాల మీద శ్రీ రెడ్డి విరుచుకుపడ్డారు. సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మీద తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

...మిగతాది 2 లో




# రజతోత్సవం టీఆర్ఎస్ కా.. బీఆర్ఎస్ కా...


✍ జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 21:

బీఆర్ఎస్ రజతోత్సవ వేళ ఆ పార్టీపై సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. రజతోత్సవానికి గులాబీదళం హడావిడి చేస్తుంది కానీ, కార్యకర్తల్లో పెద్దగా స్పందన లేదని, కనీసం స్థానిక నేతలు కూడా ఆ సభ విషయంలో ఉత్సాహంగా లేరని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అసలు పార్టీ పెట్టినప్పుడు ఉన్నవాళ్లెవరూ ఇప్పుడు కేసీఆర్ వెంట లేరు కదా అని లాజిక్ తీస్తున్నారు. మధ్యలో వచ్చినవాళ్లు, అవకాశవాదులతో ఉన్న ఆ పార్టీకి అసలు రజతోత్సవాలు ఎందుకంటూ వెటకారం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి అనే పేరుతో పార్టీ పెట్టి, భారత రాష్ట్ర సమితి అనే పార్టీకి రజతోత్సవాలు ఎలా చేస్తారంటూ సూటిగా ప్రశ్నించారు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఆ పార్టీ తెలంగాణ గొంతుక కాదని, గొంతు కోసిన పార్టీ అని ధ్వజమెత్తారు. కేసీఆర్ అర్జెంట్‌గా సీఎం ఎందుకు కావాలో కేటీఆర్ వివరించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌ను వద్దని ప్రజలు ఇంటికి పంపించారని.. ఎన్నికల వరకు ఆగలేని కేటీఆర్ అర్జంట్ గా అధికారం కావాలని కోరుకోవడం హాస్యాస్పదం అని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకి హాజరు కాని కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలా? అని ప్రశ్నించారు.రజతోత్సవాలు టీఆర్ఎస్ పార్టీకి నిర్వహిస్తున్నారా? @BRSparty కి నిర్వహిస్తున్నారా @KTRBRS? ఈ విషయం తెలంగాణ ప్రజలకు మీరు చెప్పాల్సిన

...మిగతాది 2 లో

# జూన్ 12 నాటికి 3 లక్షల గృహప్రవేశాలు


ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు.



✍ జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 21 :

తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో

...మిగతాది 2 లో



# బంగారం.. లకారం

✍ జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 21:

బంగారం కొనుగోలు సామాన్యులకు మరింత కష్టతరం అవుతోంది. రోజురోజుకి బంగారం ధరలు అకాశాన్ని తాకుతున్నాయి. 10 గ్రాముల బంగారం ధర పన్నులతో కలిసి అక్షరాల లక్ష రూపాయిలను తాకింది. సోమవారం ఒక్కరోజే బంగారం రూ.2,350 పెరిగింది. దేశంలో పసిడి ధర ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. అమెరికాచైనా సుంకాల యుద్ధం వల్ల బంగారం ధరలు పెరిగిపోయాయి. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం సోమవారం 3,405 డాలర్లకు చేరింది. దీన్ని అనుసరించి సోమవారం సాయంత్రం 5.30 గంటలకు 24 క్యారెట్ల బంగారం రూ.1,00,016కు చేరింది. ఈ ఏడాదిలో బంగారం దాదాపు రూ.20వేలకు పైగా పెరగడం గమనార్హం.

# సరస్వతి పుష్కరాల కోసం యాప్




✍ జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 21:

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా సరస్వతి పుష్కరాలు జరగనున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది మే 15 నుంచి 26 వరకు ఈ పుష్కరాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం సంబంధిత శాఖలను ఆదేశించింది. పుష్కరాల ఏర్పాట్ల కోసం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ ఇప్పటికే రూ.25 కోట్లు

...మిగతాది 2 లో

# టార్గెట్ సాత్ సాధ్యమేనా

2 లో

▸▸ మొదటిపేజీ తరువాయి

## కొత్త అధ్యాయానికి ఇది నాంది

ఈ వేదికగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వరల్డ్ ఎక్స్‌పో 2025 లో భారతదేశం నుంచి మొట్టమొదటిగా పాల్గొన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఇది గర్వకారణమని తెలిపారు. తెలంగాణ - జపాన్ మధ్య ఉన్న చారిత్రక స్నేహ బంధాన్ని దీర్ఘకాలిక భాగస్వామ్యంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్తు ప్రణాళికలను రూపుదిద్దుకునే దిశగా కలిసి పనిచేయాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన పాలన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణకు పెట్టుబడులకు ఆకర్షణగా నిలుస్తున్నాయని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. "హైదరాబాద్‌కు రండి, మీ ఉత్పత్తులు ఇక్కడ తయారు చేయండి. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచ దేశాలకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోండి" అంటూ జపాన్ కంపెనీలను ఆహ్వానించారు. తెలంగాణ - జపాన్ మధ్య ఉన్న మంచి సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయానికి ఇది నాంది కావచ్చని అభిప్రాయపడ్డారు. తెలంగాణ, ఒసాకా, అంతర్జాతీయంగా మిగతా భాగస్వాములతో కలసి అద్భుత భవిష్యత్తును నిర్మిద్దామని ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో 30,000 ఎకరాల విస్తీర్ణంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణం జరుగుతోందని పేర్కొన్నారు. ఇది ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇందులో భాగంగా జపాన్‌కు చెందిన మరుబెని కార్పొరేషన్‌తో కలిసి ఒక ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల పొడవైన రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లు, ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. అంతర్జాతీయ ఎగుమతుల కోసం సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ నది పునరుజ్జీవంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధికి జపాన్ నగరాలైన టోక్యో, ఒసాకాల శ్రేష్ఠమైన అనుభవాల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... తెలంగాణ ఇప్పటికే ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని గుర్తుచేస్తూ, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల్లో పెట్టుబడులకు అనువైన వాతావరణం రాష్ట్రంలో నెలకొన్నదని వివరించారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ... నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ'ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇది ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

## రజతోత్సవం

అవసరం ఉంది. ఒకవేళ టీఆర్ఎస్ పార్టీకి అయితే రెండు మూడేండ్ల కిందనే ఆ పార్టీ పేరు మార్చి టీఆర్ఎస్ ను బొంద పెట్టిండ్రు. మరి బీఆర్ఎస్ పుట్టి రెండు... ఎవరున్నారు..? తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం రోజున ఉన్న కీలక నేతలు ఇప్పుడు కేసీఆర్ వెంట ఎందుకు లేరని ప్రశ్నించారు ఎంపీ చామల. ఆ విషయాన్ని ఓసారి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేటీఆర్, కవిత అమెరికాలో ఉన్నారని.. ఇప్పుడు పార్టీలో కేసీఆర్ కుటుంబ సభ్యులు మినహా ఎవరు మిగిలారని ప్రశ్నించారు. తుపాకీ రాముడు, రబ్బర్ చెప్పుల హరీష్, లిక్కర్ కవిత, హ్యాపీ రావు తప్ప బీఆర్ఎస్ లో ఎవరున్నారని కౌంటర్లిచ్చారు. తెలంగాణ కోసం పార్టీలో చేరిన వారెవరూ ఇప్పుడు అక్కడ లేరని, కేవలం కేసీఆర్ కుటుంబ సభ్యులే ఉన్నారని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడినవాళ్లు.. అసలు విషయం తెలుసుకుని కేసీఆర్ కి దూరం జరిగారన్నారు. ఒకరకంగా వారందర్నీ కేసీఆరే బయటకు పంపించారని చెప్పారు. దళితుడిని తెలంగాణకు తొలి సీఎంని చేస్తానని కేసీఆర్ మోసం చేశారని, మూడు ఎకరాలు భూమి ఇస్తానని మోసం చేశారని, కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయల సొమ్ము దోచుకున్నారని.. అలాంటి వ్యక్తిని తిరిగి సీఎం ఎందుకు చేయాలన్నారు ఎంపీ చామల. కేసీఆర్ మంచి అడ్మినిస్ట్రేటర్ అయితే తెలంగాణ అప్పుల పాలెందుకైందని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు సన్నబియ్యం ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. కాంగ్రెస్ చేసిన కులగణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు మొదలైందని, రజతోత్సవ సభలో ఆ పార్టీకి బీసీ నాయకుడిని అధ్యక్షుడిగా ప్రకటిస్తారని తమకు సమాచారం ఉందని, అదే నిజమైతే తాము ఆ పరిణామాన్ని ఆహ్వానిస్తామని చెప్పారు ఎంపీ చామల. 9 ఏళ్లపాటు తెలంగాణ ప్రజల్ని దోచుకున్నందుకు, అభివృద్ధి పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినందుకు రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## జూన్ 12 నాటికి 3 లక్షల గృహప్రవేశాలు

ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి. గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించేందుకు ప్రభుత్వం అదనపు సాయం కూడా అందిస్తున్న విషయం తెలిసిందే. బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు సాయం అందిస్తున్నారు. గడువులోగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హౌసింగ్) అజయ్ జైన్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిత్యం సమీక్షిస్తున్నారు. పనులను గడువులోగా పూర్తి చేసేలా సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

## పోలీస్ స్టేషన్‌కు శ్రీరెడ్డి

నారా లోకేష్ మీద సైతం కామెంట్స్ చేశారు. పలువురు నాయకుల మీద రాయలేని భాషలో ఆవిడ మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీద సోషల్ మీడియాలో శ్రీరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కంప్లైంట్ చేశారు. ఆమె ఫిర్యాదు తీసుకున్న అనకాపల్లి పోలీసులు విచారణకు రావాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. పోలీసుల నుంచి నోటీసులు రావడంతో విజయనగరంలోని పూసపాటి రేగ పోలీస్ స్టేషన్ దగ్గరకు తన న్యాయవాదులతో శ్రీరెడ్డి హాజరు అయ్యారు. తనను అరెస్టు చేయకుండా ఉండాలని హైకోర్టు నుంచి ఆర్డర్స్ తెచ్చుకోవడంతో... శ్రీరెడ్డికి 41 సిఆర్పిసి నోటీసులు ఇచ్చి పంపించారు పోలీసులు. అవసరమైతే విచారణకు మళ్ళీ పిలుస్తామని, రావాల్సి ఉంటుందని చెప్పినట్లు తెలిసింది.

శ్రీ రెడ్డి చుట్టూ నెమ్మదిగా ఉచ్చు బిగుస్తోందా?

ఇప్పుడు ఆర్డర్స్ తెచ్చుకున్నా భవిష్యత్తులో అరెస్టు??

వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో, వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో... ఆ పార్టీ నాయకుల అండ చూసుకుని విపక్షాలపై కొందరు పరుష పదజాలంతో విరుచుకుపడ్డారు. బూతులు మాట్లాడేందుకు సైతం వెనకంజ వేయలేదు. అప్పట్లో హేయమైన వ్యాఖ్యలు చేసిన పోసాని కృష్ణ మురళిని కొన్ని రోజుల క్రితం ఏపీ పోలీసులు అరెస్టు చేయడం, ఆ తరువాత ఆయన బెయిల్ మీద బయటకు రావడం తెలిసిన విషయాలే. పోసాని అరెస్టు తరువాత శ్రీ రెడ్డిని అరెస్ట్ చేస్తారని అప్పట్లోనే కాస్త బలమైన ప్రచారం జరిగింది. ఇప్పుడు ఆమెకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతానికి తనను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు నుంచి శ్రీరెడ్డి ఆర్డర్స్ తెచ్చుకున్నప్పటికీ... భవిష్యత్తులో ఆమెను అరెస్టు చేయడం ఖాయమనేది రాజకీయ వర్గాలలో వినపడుతున్న కథనం. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూడాలి. ప్రస్తుతానికి అయితే శ్రీ రెడ్డి అరెస్ట్ కాలేదు.

# టార్గెట్ సౌత్ సాధ్యమేనా

**కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు అధికారంలోకి వచ్చి, దేశవ్యాప్తంగా తిరుగులేని విజయాలు సాధిస్తున్న బలమైన భారతీయ జనతా పార్టీకి రాజకీయంగా దక్షిణ భారతంలో ఆశించిన స్థాయిలో పట్టు చిక్కడం లేదు. దానికి ఒక దశాబ్దంగా ఈ పార్టీ వేస్తున్న ఎత్తుగడలు, చేస్తున్న ప్రయోగాలు ఫలప్రదం కావడం లేదు.**



129 లోక్‌సభ స్థానాలు ఉన్న దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలలో బీజేపీ 29 లోక్ సభ స్థానాలకు మించి గెలువలేకపోయింది. లోకసభ ఎన్నికల సందర్భంగా మిషన్ దక్షిణాది వ్యూహంలో భాగంగా 50కి పైగా లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాలనే బీజేపీ ఆశలు నెరవేరకపోగా కేరళ, తమిళనాడులలో ఎన్ని ప్రయోగాలు చేసినా ఖాతానే తెరవలేదు. బలం ఉన్న కర్ణాటకలో గతం కంటే ఎనిమిది లోక్‌సభ స్థానా లు తగ్గితే, పొత్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు లోక్‌సభ స్థానాలలో గెలువగలిగిందిఒక్క తెలంగాణలోనే గతం కంటే రెట్టింపు సంఖ్యలో 8 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించి, పరువు కాపాడు కోగలిగింది. నిధుల కేటాయింపులో మోదీ ప్రభుత్వం దక్షిణాదిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని, లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన ద్వారా దక్షిణాది ప్రాబల్యం దెబ్బ తీయాలని చూస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. గత లోక్‌సభ ఎన్నికలలో సొంత బలంతో దక్షిణాదిలో ఎదగాలనే రాజకీయ వ్యూహం ఫలించలేదు. దీంతో దక్షిణాదిలో రాజకీయంగా బలపడటానికి, కాంగ్రెస్ దాని మిత్రపక్షాలను బలహీన పరచటానికి బీజేపీ తన రాజకీయ వ్యూహాలను మార్చుకుంటున్నట్లుగా కనిపిస్తుంది. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో జనసేన, తెలుగుదేశం పార్టీలతో చివరి నిమిషంలో, కర్ణాటకలో జేడీఎస్ తోనూ పొత్తు పెట్టుకోవటం బీజేపీకి రాజకీయంగా కలిసి వచ్చింది. కాబట్టి, దక్షణ భార తంపై రాజకీయంగా పట్టు సాధించాలన్నా, కాంగ్రెస్ దాని బలమైన మిత్రపక్షం డీఎంకేని బలహీన పరచాలన్నా 39 లోక్‌సభ స్థానా లు ఉన్న పెద్ద రాష్ట్రమైన తమిళనాడుపై పట్టు సాధించాల్సి ఉంటుంది. వ్యూహం లో భాగంగానే తన పాత మిత్రపక్షమైన అన్నా డీఎంకేతో మరొకసారి భారతీయ జనతా పార్టీ పొత్తుకి సిద్ధమైంది. ఇది రాజకీయ వర్గాలను ఆశ్చర్య పరిచిందనే చెప్పాలి.

ద్రవిడ పార్టీల సహకారం లేకుండా తమిళనాడుపై పట్టు సాధించలేమని గత లోక్‌సభ ఎన్నికలు నిరూపించాయి. ఈ నేపథ్యంలో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్, వీసీకే, ఐయుఎంఎల్, వామపక్ష పార్టీల కూటమిని ఎదుర్కొని పాగా వేయాలంటే అన్నా డీఎంకేతో పొత్తు అనివార్యమని భావించారు. మేరకు అమిత్ షా తన రాజకీయ వ్యూహాలలో భాగంగా అనూహ్య నిర్ణయం తీసుకున్నారనే చెప్పాలి. 2026లో తమిళనాడులో జరగనున్న శాసనసభ ఎన్నికలలో డీఎంకేని ఓడించడం ద్వారా 2029 లోక్‌సభ ఎన్నికలలో తమిళనాడులో పట్టు సాధించాలనేది ఆ పార్టీ వ్యూహం వలె ఉన్నది. గత లోక్‌సభ ఎన్నికలలో 8 చిన్న పార్టీలతో పొత్తు పెట్టుకుని అన్నామలై లాంటి యంగ్ లీడర్‌తో పోరాటం చేసినా ఒక్క లోక్‌సభ స్థానాన్ని కూడా గెలువలేక పోయింది. లోక్‌సభలో ఐదవ అతి పెద్ద పార్టీగా ఉన్న డీఎంకేని, దక్షిణాది నుంచి కేంద్ర ప్రభుత్వం కంట్లో నలుసుగా మారిన ఎంకే స్టాలిన్‌ని దెబ్బ తీయటానికి షా రూ పొందించిన మంత్రాంగంగా పై పొత్తును భావిస్తున్నారు. జయలలిత మరణం తర్వాత అనేక సవాళ్లను ఎదుర్కొని మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి తమిళనాడులో అన్నా డీఎంకేని బలమైన పార్టీగా నిలుపగలిగారు.

2024 లోక్‌సభ ఎన్నికలలో ఆ పార్టీ ఒంటరిగా 23 శాతం ఓట్లను సాధించింది కనుకే అన్నా డీఎంకే, బీజేపీ జత కడితే రెండు పార్టీల బలం 41 శాతం అవుతుంది. ఈ రకంగా డీఎంకే కూటమికి బలమైన ప్రత్యర్థిగా నిలబడవచ్చన్నది షా అంచనా. పన్నీరు సెల్వం, దినకరన్ లాంటి వాళ్ళని కూడా తమవైపుకు తిప్పుకొని డీఎంకేకి గట్టి పోటీ ఇవ్వాలనేది ఆయన వ్యూహంగా కనిపిస్తుంది. మరొకవైపు సినీ హీరో విజయ్ పార్టీ టీవీకే చీల్చే ఓట్లుకూడా తమిళనాడు రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయి. తమిళనాడులో షా ఎత్తుగడతో డీఎంకే, కాంగ్రెస్‌లు కొంత ఆత్మరక్షణలో పడినట్లుగానే కనిపిస్తున్నది. కర్ణాటకలో జేడీ(ఎస్)తో, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేనలతో, తమిళనాడులో అన్నా డీఎంకేతో ఆయా రాష్ట్రాలలో పాగా వేసి, ప్రత్యర్థి పార్టీల దూకుడుకు కళ్లెం వెయ్యడమే బీజేపీ 'ప్లాన్‌బి'గా కనిపిస్తున్నది.

దక్షిణాదిలో బలం పెంచుకోవడానికి ఇక్కడి రాష్ట్రాల నుంచి బీజేపీకి కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎంపిక చేయాలన్నది ఆ పార్టీ వేస్తున్న మరొక ఎత్తుగడగా విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలోనూ తమిళనాడు నుంచి జానా కృష్ణమూర్తి, ఆంధ్రప్రదేశ్ నుంచి వెంకయ్య నాయుడు, తెలంగాణ నుంచి బంగారు లక్ష్మణ్ లాంటి వారు బీజేపీ జాతీయ అధ్యక్షులుగా పని చేశారు. తమిళనాడు నుంచి అన్నామలై, తెలంగాణ నుంచి కిషన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నుంచి పురంధరేశ్వరి బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి రేసులో వినపడుతున్న పేర్లు. ఆ పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారిని ఎంపిక చేయటం ద్వారా తమది ఉత్తరాది పార్టీ మాత్రమే కాదు, దక్షిణాదికి కూడా ప్రాధాన్యం ఇస్తుందనే సంకేతం ప్రజలలోకి పంపాలనేది పార్టీ వ్యూహం అంతరార్థంగా కనిపిస్తున్నది.

> **దేశంలో ఇప్పటికే బీజేపీ 16 రాష్ట్రాలలో, దాని మిత్రపక్షాలు ఆరు రాష్ట్రాలలో అధికారంలో ఉన్నాయి. 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో పార్టీ కొంత బలహీన పడినట్లుగా కనిపించినా లోక్‌సభ ఎన్నికల అనంతరం ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరిగితే, ఇప్పటికే అధికారంలో ఉన్న హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలలోనూ దానిని నిలబెట్టుకోవచ్చు.**

రాబోయే లోక్‌సభ ఎన్నికల నాటికి దక్షిణాదిలో బలపడటానికి ఏ ఒక్క చిన్న అవకాశాన్ని కూడా వదులుకోవడానికి భారతీయ జనతా పార్టీ ఇష్టపడటం లేదు. దేశంలో ఇప్పటికే బీజేపీ 16 రాష్ట్రాలలో, దాని మిత్రపక్షాలు ఆరు రాష్ట్రాలలో అధికారంలో ఉన్నాయి. 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో పార్టీ కొంత బలహీన పడినట్లుగా కనిపించినా లోక్‌సభ ఎన్నికల అనంతరం ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరిగితే, ఇప్పటికే అధికారంలో ఉన్న హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలలోనూ దానిని నిలబెట్టుకోవచ్చు.

ఇండియా కూటమిలోని ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో అధికారాన్ని సొంతం చేసుకోవడం ద్వారా మరోసారి బీజేపీ తన బలాన్ని నిరూపించుకుంది. మొత్తం మీద బీజేపీ చాపకింద నీరులా ఒక్కొక్క రాష్ట్రాన్ని తన ఖాతాలో వేసుకుంటున్నది. 2025 చివరిలో జరిగే బీహార్ శాసనసభ ఎన్నికలలోనూ, 2026లో జరిగే పశ్చిమ బెంగాల్, తమిళనాడు శాసనసభ ఎన్నికలలోనూ గెలువడానికి బీజేపీ బలమైన వ్యూహాలనే సిద్ధం చేసుకుంటుంది. 121 లోక్‌సభ స్థానాలు గల ఈ మూడు పెద్ద రాష్ట్రాలలో గెలుపు సాధిస్తే (18వ లోక్‌సభ ఎన్నికలలో ఈ మూడు రాష్ట్రాల నుంచి పార్టీ గెలిచిన లోక్‌సభ స్థానాలు కేవలం 42 మాత్రమే) దేశంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగే అవకాశాలు ఉంటాయి. బీజేపీకి కలిసి వచ్చే అంశం ఆ పార్టీ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాలలో దాని బలం చెక్కు చెదరటం లేదు. ఇదే సమయంలో విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో వాటి పూర్వపు బలాన్ని కోల్పోతున్నాయి. మరొక వైపు దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో కూడా (తెలంగాణ మినహాయిస్తే) కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకోలేక పోతున్నది. ఇది కూడా ఒకింత బీజేపీకి రాజకీయంగా కలిసివస్తున్నది. తమిళనాడులో స్టాలిన్, పశ్చిమ బెంగాల్‌లో మమత బెనర్జీ, బీహార్‌లో తేజస్వి యాదవ్, ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్ యాదవ్‌లే బీజేపీని కొంత ప్రతిఘటిస్తున్నారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో బీజేపీ రాజకీయ వ్యూహాలు ఫలిస్తే పార్టీ దేశంలో మరింత బలపడుతుంది. తమిళనాడులో ఆ పార్టీ అన్నా డీఎంకేతో పొత్తు ఆంధ్రప్రదేశ్‌లో లాగా విజయవంతమైతే దక్షిణాదిలో బీజేపీకి మరింత బలం పెరుగుతుంది. దక్షిణాదిలో కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో పార్టీ రాజకీయ ఎత్తుగడలు ఫలిస్తే ఈ మొత్తం ప్రాంతంపై దానికి పట్టు చిక్కినట్లే అనుకోవాలి. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో షా మంత్రాంగం ఫలించినట్లుగానే తమిళనాడులో కూడా ఫలిస్తుందో లేదో చూడాలి. ఇందుకు తమిళనాడు శాసనసభ ఎన్నికల వరకు వేచి ఉండాల్సిందే.

## వివాదాల స్మిత..

నోటీసులదాకా వెళ్ళింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఆమె పెట్టిన ఎక్స్ మెసేజ్‌కు సంబంధించి... గచ్చిబౌలి పోలీసులు ఈ టూరిజం సెక్రెటరీకి నోటీసులు జారీ చేశారు. ఫేక్, ఏఐ జనరేటెడ్ ఫోటోలను సోషల్ మీడియాలో రీపోస్ట్ చేశారన్నది స్మితా సబర్వాల్ పై నమోదైన అభియోగం. ప్రస్తుతం హైదరాబాద్‌లో మిస్ వాల్డ్ పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో కీలకంగా ఉన్నారు స్మిత. అది ప్రతిష్టాత్మ ఈవెంట్ కావడం, పైగా టూరిజం సెక్రెటరీగా ఉండి బయట ఫోకస్డ్ పొజిషన్ కావడంతో... ఆమె పోస్ట్‌ను సీరియస్‌గా తీసుకుంది రేవంత్ సర్కార్. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఫేక్ వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసినందుకు ఆమె మీద కఠిన చర్యలు ఉంటాయని పోలీస్ అధికారులు చెప్తున్నారు. గతంలో కూడా ఇలాగే చాలాసార్లు తన ట్వీట్స్‌తో వివాదాస్పదం అయ్యారామె. ఐఏఎస్‌గా ఎంపికయ్యే వారికి ఎలాంటి వైకల్యం ఉండకూడదని, కాళ్లు చేతులు సక్రమంగా ఉండాలంటూ... స్మిత చేసిన ట్వీట్ జాతీయ స్థాయిలో తీవ్ర దుమారం రేపింది. సాటి ఐఏఎస్‌లు కూడా ఆమె వైఖరిని తీవ్రంగా తప్పు పట్టారు. చివరికి క్షమాపణలు చెప్పుకునేదాకా వెళ్ళింది వ్యవహారం. ఇక ఇటీవల వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి స్మితా సభర్వాల్ వాహనానికి లక్షల రూపాయలు చెల్లించడాన్ని ఆడిట్ అధికారులు తప్పు పట్టారు. తొమ్మిదేళ్ళలో దాదాపు 61లక్షల రూపాయల్ని స్మితా వాహనానికి చెల్లించడం వివాదాస్పదమైంది. ఆ వ్యవహారం కూడా నోటీసులదాకా వెళ్ళింది. కానీ... ప్రభుత్వ ఉన్నతాధికారిగా పని చేస్తూ ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టడం పైనే ఇప్పుడు తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ ప్రభుత్వంలో అధికారిగా కొనసాగడం ఇష్టం లేకపోతే... ఆమె పోస్టు నుంచి తప్పుకోవాలి కానీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయినా తనని తాను చాలా తెలివైన, ఇంటలెక్చువల్ పర్సన్ గా సెల్ఫ్ ప్రమోట్ చేసుకునే స్మిత సబర్వాల్ ఒక ఏఐ ఫేక్ ఫోటో ని ఎలా గుర్తించలేకపోయారు? అంత గుడ్డిగా ఫోటోని సోషల్ మీడియాలో ఎలా పోస్ట్ చేశారు అని ప్రశ్నిస్తున్నారు సీనియర్లు. చిన్న చిన్న ఉద్యోగులు తెలిసీ తెలియక తప్పులు చేస్తే... సస్పెన్షన్లు, డిస్మిస్ చేసే ఉన్నత అధికారులే ఇలాంటి పనులు చేస్తే ఎలాగన్న ప్రశ్నలు వస్తున్నాయి. భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇలా నిబంధనలకు విరుద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సోషల్ మీడియాలో మెసేజ్‌లు పెట్టడం సరైన పద్ధతి కాదంటున్నాయి సచివాలయ వర్గాలు. కెసిఆర్ ప్రభుత్వంలో అంతా తానై నడిపించిన స్మితా.. ప్రస్తుతం ఉనికి చాటు కునేందుకే ఇలాంటి మెసేజ్‌లు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు అధికార పార్టీ నేతలు. అయినా... వివాదాలు స్మితకు కొత్త కాదు. ఎప్పుడూ ఏదో ఒక గొడవని నెత్తినేసుకు తిరగడం ఆమెకు అలవాటే. సీనియర్ ఐఏఎస్‌లు సాధారణంగా... ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తమదైన శైలిలో తీసుకువెళ్ళడం, అభివృద్ధిలో తమ ముద్ర కనిపించేలా సంస్కరణలు తీసుకురావడం వంటివి చేస్తుంటారు. కానీ.... అందుకు భిన్నంగా స్మిత అనవసర విషయాల్లో జోక్యం చేసుకోవడం, సాఫీగా సాగుతున్న పనిలో కల్పించుకుని వివాదాస్పదం చేయడం అలవాటైపోయింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో... కంచ గచ్చిబౌలి భూములపై స్మిత పెట్టిన మెసేజ్‌కు రియాక్షన్‌గా పోలీసులు నోటీసుతోనే సరిపెడతారా? లేక అంతకు మించి ముందుకు వెళతారా అన్నది చూడాలి. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్మిత సబర్వాల్... ఎక్స్ట్రార్డినరీ ఆఫీసర్ల వ్యవహరించారు. అంతేకాదు ఆమె ఐఏఎస్ అధికారిగా కంటే బి ఆర్ ఎస్ సీనియర్ నేతలాగే వ్యవహారాలు నడిపారు . ప్రతి రోజు ఏదో ఒక వ్యవహారంలో దూరి, తన ఉనికిని చాటుకోవడం కోసం స్మితా సబర్వాల్ చేస్తున్న పనులు చూసి సీనియర్లు నవ్వుకుంటున్నారు.

## సరస్వతి పుష్కరాల యాప్

మంజూరు చేసింది. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి పనులను సమర్థవంతంగా చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. కాగా, తాజాగా సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ దేశంలోని భక్తులందరికీ పుష్కరాలకు చేరుకోవడానికి ఒక సమగ్ర గైడ్‌లా ఉపయోగపడుతుంది. హైదరాబాద్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ చేతుల మీదుగా ఆవిష్కరించబడిన ఈ యాప్ ఇప్పుడు వినియోగదారులకు అందుబాటులో ఉంది. ఈ యాప్‌లో సాధారణ స్నాన ఘాట్, సరస్వతీ ఘాట్ యొక్క స్థానం, ఆలయానికి చేరుకునే మార్గం, బస్ స్టాండ్ వంటి ప్రయాణ ప్రాంగణాలకు ఎలా వెళ్లాలి, వాహనాలు పార్క్ చేసే ప్రదేశాలు, మరియు వైద్య సహాయ కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి అనే వివరాలు పొందుపరచబడ్డాయి. అంతేకాకుండా, అన్నదాన కేంద్రాలు, ప్రసాదాల విక్రయ కౌంటర్లు, సామాన్లు భద్రపరుచుకునే ప్రదేశాల గురించిన సమాచారాన్ని కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. పుష్కరాలకు వచ్చే భక్తులు కాళేశ్వరం సమీపంలోని ఇతర ప్రసిద్ధ దేవాలయాలైన మేడారం, రామప్ప, మరియు లక్నవరం వంటి పర్యాటక ప్రదేశాల వివరాలను కూడా ఈ యాప్‌లో చూడవచ్చు. ఈ విధంగా, ఈ మొబైల్ అప్లికేషన్ పుష్కరాలకు వచ్చే భక్తులకు సమగ్రమైన సమాచారాన్ని ఒక్క క్లిక్‌తో అందిస్తూ వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేయనుందని అధికారులు తెలిపారు.

# దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంది

✍ జయభేరి, హైదరాబాద్ :



భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా నేరేడ్మెట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీ మునిస్వామితో కలిసి పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్. జిల్లా అధ్యక్షుల మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీధర్, సుభాష్ రెడ్డి, ఆచారీ, mbc మాజీ చైర్మన్ తాడురి శ్రీనివాస్, కొప్పు భాష, శిల్పారెడ్డి, గీతమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. పార్లమెంట్లో ప్రతినిత్యం కాంగ్రెస్ వాళ్ల చేతుల్లో రాజ్యాంగ ప్రతులు కనిపిస్తున్నాయి. బిజెపి, నరేంద్ర మోడీ రాజ్యాంగాన్ని మారుస్తారని దాన్ని కాపాడటానికి అని పదేపదే చెప్పారు. ఇది దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంది. రాజ్యాంగాన్ని అపహస్యం చేసింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ స్వార్థం రాజకీయాల కోసం అనేకసార్లు సవరణలు చేశారు. ప్రపంచం గొప్ప మేధావిగా కీర్తించిన అంబేద్కర్ ని అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇది ఎవరో కాదు అంబేద్కర్ ఆత్మ కథలో ఆయనే చెప్పారు. అస్పృశ్యత అంటరానితనం నన్ను ఎంతగా బాధించిందో.. నా ఓటమికి కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రయత్నం, నన్ను అవమానించిన పద్ధతి, పార్లమెంటులో అడుగుపెట్టకుండా చేసిన కుట్ర ఎక్కువ భాదించింది అని అంబేద్కర్ స్వయంగా చెప్పినట్టుగా మన చరిత్ర చెబుతుంది.

ఈ దేశంలో ఉన్న ఆకలని, అంటరానితనాన్ని, అస్పృశ్యతను అర్థం చేసుకున్న బిడ్డనే కాకుండా ప్రపంచంలో ఉన్న వివిధ దేశాల రాజ్యాంగాలలోని మంచి విషయాలను సేకరించి అహో రాత్రులు కష్టపడి గొప్ప రాజ్యాంగాన్ని తయారు చేశారు. సమస్తసంపదలు దేశ ప్రజల అవసరాలను ఆకలిని తీర్చే విధంగా ఉండాలి, డెవలప్మెంట్ విత్ ఈక్వల్ డిస్ట్రిబ్యూషన్ అని ప్రవర్తించిన మహానాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. 77 ఏళ్ల తర్వాత కూడా ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థ భారత్ కి ఉంది అనడానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే కారణం. 140 కోట్ల జనాభా ఎన్ని వైవిధ్యాలు సంస్కృతులు సాంప్రదాయాలు కలిగి ఫెడరల్ వ్యవస్థ ఉన్న దేశం మనదేశం చెక్కుచెదరకుండా కలిసి ఉండటానికి పునాది వేసిన నాయకుడు బాబాసాహెబ్. చైనాలో ప్రజాస్వామ్యం హక్కులు లేవు. నేతృత్వ ప్రభుత్వం కొనసాగుతుంది.

అమెరికాలో ప్రజాస్వామ్యం తలకిందుల అవుతుందేమో కానీ భారత్లో మాత్రం కాదు. ప్రపంచానికి ఆదర్శంగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ 80 రాజ్యాంగ సవరణలు చేసింది.. ఈ సవరణలో అత్యంత దుర్మార్గమైనది 42వ సవరణ. అంబేద్కర్ ప్రవచించిన మూల సూత్రాలు లేకుండా చేసింది. వాక్ స్వాతంత్రాన్ని, పత్రిక స్వేచ్ఛను అణిచివేసిన చీకటి అధ్యాయమే ఎమర్జెన్సీ. అన్నిటికీ అణచివేసి ప్రజాస్వామ్యాన్ని చరబట్టింది ఇందిర హయాంలోని కాంగ్రెస్ పార్టీ. ఎమర్జెన్సీ తరువాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు భూస్థాపితం చేశారు. 356 ను దుర్వినియోగం చేసి.. తనకు నచ్చకపోతే రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. కాంగ్రెస్ పాలన స్కాములమయం. బోఫోర్స్ 2g కోల్ స్కాములతో దోపిడీ చేసింది. సొంత మంత్రులే జైలుకు వెళ్లారు. ప్రజాస్వామ్యం పట్ల అసహ్యం కలిగించారు. ప్రభుత్వం నాయకులంటే స్వార్థం తప్ప ధర్మం లేదు అనే భావన ఏర్పడేలా చేసింది కాంగ్రెస్ పార్టీ. అలాంటివారు భారతీయ జనతా పార్టీని పట్టుకొని నియంతృత్వం వైపు తీసుకుపోతున్నారని రాజ్యాంగం మారుస్తుందని అబద్ధపు ప్రచారం చేశారు.

శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం ప్రాణాలు కోల్పోయారు. ఉపాధ్యాయ రాసుకున్న విషయాలను సంపూర్ణంగా ఆచరించి చూపిస్తున్న నాయకుడు నరేంద్ర మోడీ. 2019, 2024 ఎన్నికల మ్యానిఫెస్టోలో మాత్రమే కాదు వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే విధానం ను 1980 భారతీయ జనతా పార్టీ ఏర్పడినప్పుడు ఈ మేనిఫెస్టోలో పెట్టారు. ఒకే దేశం ఒకే చట్టం ఒకే దేశం ఒకే ఎన్నిక మా విధానం. భారతదేశము స్వతంత్రం వచ్చిన తర్వాత మొదటి నాలుగు ఎన్నికలు పార్లమెంట్ కి అసెంబ్లీకి ఒకేసారి జరిగాయి. దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం ఆలోచిస్తున్నా ఆలోచించిన పార్టీ బిజెపి. 21 వేల మందిని కలిసి.. 45 పార్టీలలో 32 పార్టీలు అనుకూలంగా ఓటు వేసి 80% జాతి వన్నేషన్ వన్ ఎలక్షన్ కోసం ఆలోచన చేస్తుందని రిపోర్టు ఇచ్చిన మహనీయుడు రామ్ నాథ్ కోవింద్. దాన్ని ఆచరణలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు మోడీ.

దానిని ఆపగలిగే సత్తా ఎవరికీ లేదు. కాంగ్రెస్ పార్టీ తన స్వార్థం కోసం అధికారమే పరమాధిక పనిచేసే పార్టీ. ఎలక్షన్ ఓరియెంటెడ్ ఆలోచనలు.. పవర్ ఓరియెంటెడ్ ఆలోచనలు తప్ప పీపుల్ ఓరియెంటెడ్ ఆలోచనలు లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ. అనేక పార్టీలో కుటుంబ పార్టీలు మాత్రమే. టిఆర్ఎస్ కుటుంబ పార్టీ. ఎంఐఎం పార్టీ కుటుంబ పార్టీ. కాంగ్రెస్ కుటుంబ పార్టీ. కానీ ప్రజల పార్టీగా ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ. ఫ్లాట్ ఫాం మీద చాయ్ అమ్ముకునే ఒక మాములు బిడ్డను ప్రధానమంత్రిని చేసిన పార్టీ బిజెపి. నరేంద్ర మోడీ వచ్చిన 11 ఏళ్లలో ఈ జాతి తలదించుకుని సందర్భం ఎక్కడన్నా ఉందా ? ఎక్కడైనా ఒక స్కాం జరిగిందా ? మోడీ ఇలానే కొనసాగితే స్వార్థ రాజకీయ పార్టీలకు ప్రమాదమని మోడీ అంటే భయపడుతున్నారు. రాహుల్ గాంధీ అమెరికా పోయి దేశ ప్రతిష్టను తీస్తున్నారు.

దేశంలో ఎన్నికల మీద ప్రజలమీద ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదు. రాజ్యాంగం మీద ఎన్నికల కమిషన్ మీద ప్రజాస్వామ్య మీద ప్రజల మీద నమ్మకం లేదు. మీ చేష్టలు, చిల్లర పనులు చూసి మీరేనా మమ్మల్ని పాలించిందని సిగ్గుతో తలదించుకుంటున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కి భారతరత్న స్వాతంత్రం వచ్చినప్పుడు ఇవ్వాలి. కానీ కాంగ్రెస్ ఇవ్వకపోతే vp సింగ్ ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రపంచ మేధావులలో గొప్పవాడు అని భారతరత్న ఇచ్చి సత్కరించారు. వాజ్పేయి ఆయన ఫోటోను పార్లమెంట్లో పెట్టారు. నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత పంచ తీర్థాలను తీర్చిదిద్దారు. ఢిల్లీలో అంబేద్కర్ స్టడీ సెంటర్ ను చూస్తే గర్వం కలుగుతుంది. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు సజీవంగా ఉంచుతున్న పార్టీ భారతీయ జనతా పార్టీ. కాంగ్రెస్ ఖాతం అవుతున్న పార్టీ. అంతరించిపోతున్న పార్టీ. బిజెపి దేశంలోనే అతి గొప్ప ప్రజాస్వామ్య పార్టీగా ప్రపంచంలోనే భరత జాతి ఆత్మగౌరవాన్ని ఎగురవేసిన నాయకుడు నరేంద్ర మోడీ. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా తీర్చిదిద్దుతున్న నాయకుడు నరేంద్ర మోడీ. దీనికి కారణం భారత రాజ్యాంగం, అంబేద్కర్. కాబట్టి ఆయన జయంతి ఉత్సవాలను ప్రతి గల్లీలో బస్తీలో గ్రామంలో నిర్వహిస్తున్నాము.

ప్రపంచంలో ఇన్ని విగ్రహాలున్న మహనీయుడు ఇంకొకరు లేరనుకుంటా. వారిని సన్మానించుకోవడం గౌరవించుకోవడం అంటే మన జాతిని మన ప్రజాస్వామ్యాన్ని గౌరవించుకోవడం. రేపటి తరాలకు స్ఫూర్తిని అందించడం.



## భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

- ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి - తహసిల్దార్ యాదగిరి రెడ్డి

✍ జయభేరి, ఏప్రిల్ 21:

తూంకుంట లో మొగుళ్ళ వెంకట్ రెడ్డి గార్డెన్స్ లో ఈ నెల 22 న భూభారతి చట్టంపై అవగాహన నిర్వహించనున్నట్లు తహసీల్దార్ యాదగిరి రెడ్డి తెలిపారు. గ్రామాలలో భూసంబంధిత సమస్యలు ఉన్నట్లయితే భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ కార్యక్రమాన్నీ అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఆర్టీసీ బస్సు ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

- శామీర్ పేట కట్ట మైసమ్మ ఆలయ సమీపంలో ఘటన



✍ జయభేరి, ఏప్రిల్ 21:

ఆర్టీసీ బస్సు డ్రైవర్ అజాగ్రత్త, నిర్లక్ష్యం కారణంగా వ్యక్తి మృతి చెందారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామీర్ పేట వద్ద చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం శామీర్ పేట లోని కట్ట మైసమ్మ ఆలయం వద్దగల బ్రిడ్జి వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి మెట్ పల్లి వెళ్తున్న ఆర్టీసీ బస్సు రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొంది. ఈ ఘటనలో అతని తలకు, కాలుకు బలమైన గాయాలు కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం ఆర్ వి ఎం ఆస్పత్రికి తరలించగా అతన్ని పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందాడని తెలిపారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ అజాగ్రత్త మరియు నిర్లక్ష్యం కారణంగానే వ్యక్తి మృతిచెందడని స్థానికులు పేర్కొన్నారు. కాగా మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని, మృతుడు సుమారు 25 నుండి 30 సంవత్సరాల వయసు ఉంటుందని, బ్లూ కలర్ పాయింట్, తెల్ల రంగు చుక్కలు గల బ్లూ కలర్ షర్ట్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## విష్ణుపురి కాలనీ వరద ముప్పులో

### మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై నివాసితుల ఆవేదన

- పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని ముంపు ప్రాంత కాలనీలలో వర్షాకాలం రాకముందే వరదలు రాకుండా అన్ని పనులు పూర్తి చేయాలి : తుంగతుర్తి రవి

✍ జయభేరి, మేడిపల్లి :



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ విష్ణుపురి కాలనీ వర్షాకాలం దరి చేరగానే వరద ముప్పుకు గురవుతూ, కాలనీ ప్రజలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టి వేస్తోంది. వరద నీరు ఇళ్లలోకి ప్రవేశించి ప్రజల జీవన విధానాన్ని ఇబ్బందులకు గురిచేస్తోంది. కాలనీ నివాసితులు ఇప్పటికే పలు మార్లు మున్సిపల్ కమిషనర్కు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి ప్రత్యక్ష చర్యలు చేపట్టకపోవడంతో వారు అసంతృప్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో, విష్ణుపురి కాలనీ ప్రెసిడెంట్ అమర్నాథ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, మహిళలు, స్థానిక నాయకులు, వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు, మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొని సంబంధిత అధికారులకు సమస్యను మరోసారి వివరించారు. ఈ అంశంపై పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి స్పందిస్తూ, "వర్షాకాలానికి ముందే సంబంధిత పనులను పూర్తి చేసి, కాలనీ ప్రజలు మళ్లీ వరద ముప్పుకు గురికాకుండా చూడాలి. అధికారులు బాధ్యతగా స్పందించాలి" అని అన్నారు. ప్రజల కష్టాలను నిర్లక్ష్యం చేయకూడదని, వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. ప్రజలు ఇప్పుడు అధికారుల వెంటనే స్పందన కోసం ఎదురుచూస్తున్నారు. వారి ప్రాథమిక హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవడం తక్షణం అవసరం అన్నారు.

## పేదల సంక్షేమం.. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- సన్న బియ్యం పంపిణీతో పేద వర్గాల్లో సంతోషం
- నియోజకవర్గ అభివృద్ధికి రూ 5 కోట్లు మంజూరు
- సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రాధాన్యత

✍ జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 21 :



పేదల సంక్షేమంకాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి రూ 5 కోట్లు మంజూరీ చేయగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి మొదటి విడతగా రూ లక్ష చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా సన్న బియ్యం పంపిణీతో పేద వర్గాల్లో సంతోషం వ్యక్తం అవుతుండగా, త్వరలోనే రేషన్ కార్డులు అందించనున్నట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి పనిచేస్తుండగా, ఎస్సీ వర్గీకరణ, కుల గణన, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, రూ 2 లక్షల పంట రుణమాఫీ, ఖాళీ పోస్టుల భర్తీ వంటి సాహసోపేత నిర్ణయాలతో కాంగ్రెస్ సర్కార్ అన్ని వర్గాల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, కుంట్ల లక్ష్మారెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యులు షరీఫ్, నేతలు పూడెం శ్రీనివాస్ రెడ్డి, సత్యం, కన్నా యాదవ్, పొద్దుటూరి వేణు, గుండు లక్ష్మణ్, సమీర్, గాడిపల్లి శ్రీనివాస్, గుంటుకు శ్రీనివాస్, శివారెడ్డి, మల్యాల భద్రయ్య, అక్కరం యాదగిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## తన్నీరు కళ్ళలో కన్నీరు..!!

- మనసు కదిలించింది.. కన్నీటి పర్యంతం..!!
- చిన్నారి ఆవేదన మాటలకు చలించిన హరీష్ రావు..!!
- చిన్నారిని ఓదారుస్తూ కంటతడపెట్టిన హరీష్ రావు..!!

✍ జయభేరి, సిద్దిపేట, ఏప్రిల్ 21 :

మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో సిద్దిపేటలో విద్యార్థుల కోసం భద్రంగా ఉండాలి భవిష్యత్తులో ఎదగాలన్న అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఓ చిన్నారి తన ఆవేదనను చెబుతూ అందరికీ కంటతడి పెట్టించింది. తండ్రి చనిపోయాడు తన బాధ్యతలన్నీ తల్లి ఎంతో కష్టపడి చూసుకుంటుందని చిన్నారి సాత్విక అనే విద్యార్థిని ఆవేదన వ్యక్తం కన్నీరు పెట్టుకుంది. దీంతో అక్కడే ఉన్న హరీష్‌రావు చిన్నారిని అక్కున చేర్చుకుని ఆ అమ్మాయిని ఓదార్చడంతోపాటు కంటతడి పెట్టుకున్నారు. ఆవేదనకు నుంచి లోను కావద్దని తాను అన్ని విధాల అండగా ఉంటానని చిన్నారి సాత్వికకు హరీష్‌రావు భరోసానిచ్చారు. కార్యక్రమం పూర్తయ్యేంతవరకు ఆ చిన్నారిని పక్కనే కూర్చోపెట్టుకొని ఎంతో మనోధైర్యాన్ని కల్పించారు.

## ఘనంగా బాబు పుట్టినరోజు వేడుకలు



✍ జయభేరి, పరవాడ:

పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పార్టీ ఆఫీసులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు, మత్స్యకార సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి, చింతకాయల ముత్యాలు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు జన్మదిన వేడుకను పురస్కరించుకొని బారీ కేక్‌ని కట్ చేశారు. అనంతరం అభిమానులకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం చింతకాయల ముత్యాలు మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి పాటుపడడంలో భగవంతుడు ఆయనకి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. చంద్రబాబు పుట్టినరోజె దిబ్బపాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల ముత్యాలనాయుడు కూడా పుట్టినరోజు కావడం ఎంతో సంతోషంగా ఉందని చింతకాయల ముత్యాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు అర్జిల్లి దేవిరవి, మైలపల్లి అప్పన్న, మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మోరు, టిడిపి పార్టీ అభిమానులు, చింతకాయల ముత్యాలనాయుడు, సూరాడ నాగార్జున, చింతకాయల దేముడు, అర్జిల్లి అప్పలరాజు, బొంది పెంటయ్య, పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మద్యాన్ని నియంత్రించి బెల్ట్ షాపులు ఎత్తివేయాలి

- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం




✍ జయభేరి, పరవాడ:

మద్యాన్ని నియంత్రించి బెల్ట్ షాపులు ఎత్తివేయాలి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం సోమవారం పరవాడ జెఎన్ఎమ్ఆర్ కాలనీలో మద్యం,మత్తు పదార్థాల్ని అరికట్టాలని బెల్ షాపులు ఎత్తివేయాలని నిరసన తెలియజేశారు. ఈ మద్యం వల్ల కుటుంబాలు రోడ్డుని పడుతూ ఉన్నాయి మహిళలు మీద అత్యాచారాలు జరుగుతున్నాయని మద్యం మొత్తులో దొంగతనాలకి పాల్పోడుతున్నారని దొంగలుగా మారుతున్నారని మద్యం నియంత్రిస్తానని చెప్పిన ప్రభుత్వం నేడు విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ బెల్ట్ షాపులు పెట్టి ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తినటానికి తిండి దొరకట్లేదు కానీ తాగడానికి మద్యం దొరుకుతుందని గుడికి బడికి తేడా లేకుండా బెల్ట్ షాపులు పెరిగిపోయాయిని కావున నిత్యవసర వస్తు ధరలు తగ్గించాలని 14 రకాల సరుకులు ఇవ్వాలని తెల్ల రేషన్ కార్డు ఉన్నవాళ్లందరికీ అందించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల జీవితాలతో ఆడుకొంటుందని తక్షణమే మద్యం బెల్ట్ షాపులు తీసివేయాలని జేఎన్ఎంఆర్ కాలనీలో కమిటీ ప్రెసిడెంట్ ఎం బంగారమ్మ, సెక్రెటరీ అన్నపూర్ణ, లావణ్య, ఆర్ సీతా మహాలక్ష్మి,జి లక్ష్మి, శ్రీదేవి, ప్రియాంక, నాగ మాల ,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న లారీ.. డ్రైవర్ మృతి



✍ జయభేరి, ఏప్రిల్ 21:

అతివేగం ఫలితం నిండు ప్రాణం గాల్లో కలిసింది. లారీ అతివేగంతో చెట్టును ఢీకొన్న ఘటనలో లారీ డ్రైవర్ అక్కడిక్కడే మృతి చెందారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామీర్ పేట సమీపంలో చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం కు చెందిన ఆశాల బేతయ్య (44) లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఆదివారం కాళేశ్వరం వైపు నుండి వస్తుండగా శామీర్ పేట సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే అతివేగంతో రావడంతో అదుపు తప్పి చెట్టుకు ఢీకొంది. ఈ ఘటనలో అతనికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. కాగా ఈ విషయమై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## క్రీడా రిజర్వేషన్ పెంపు పై సీఎం చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం

- ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఆర్చరీ సంఘ అధ్యక్షులు పి.సూర్యనారాయణ రెడ్డి హర్షం

**జయభేరి, పరవాడ:**

ఎందరో ప్రతిభవంతులైన క్రీడాకారులకు ఉపయోగ పడేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలలో స్పోర్ట్స్ కోటను 2% నుండి 3% వరకు పెంచడమే కాకుండ ప్రతిభ గల క్రీడాకారులకు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా ఉద్యోగం కల్పించడనికి బీజం వేసి ( ఏ ప్రభుత్వమైన అదే రూల్స్ పాటించేలా ) నిర్ణయం తీసుకుని యువ క్రీడాకారులకు ఆశాద్వీపమైన ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఆర్చరీ సంఘ అధ్యక్షులు పి. సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తు క్రీడా భివందానాలు తెలియజేసారు. ముఖ్యమంత్రి తీసుకొన్నా ఈ నిర్ణయం చారిత్రాత్మకమైనది గా పేర్కొంటూ దీని స్ఫూర్తి తో ఈ విద్యా సంవత్సరం లో తమ విద్యా సంస్థ సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో ఉన్న 12 క్రీడాంశాలతో పాటుగా చెస్, పీకేల్ బాల్, బాల్ బాడ్మింటన్, రోప్ స్కిప్పింగ్ వంటి క్రీడాంశాలను కొత్త గా నెలకొల్పుతున్నామని ఆయన తెలిపారు.




## పాఠశాలకు కంప్యూటర్,ప్రింటర్ బహుకరణ

- పాఠశాల అభివృద్ధికి తన వంతు సాయం అందిస్తా - గ్రామ యువ నాయకులు క్యాతం మధుకృష్ణ




**జయభేరి, ఏప్రిల్ 21:**

లక్ష్మాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలకు కంప్యూటర్ మరియు ప్రింటరు ను లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకులు క్యాతం మధుక్రిష్ణ అందచేశారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా వాటిని తలదన్నే రీతిలో నాణ్యమైన విద్యతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించాలనే సదుద్దేశ్యంతో లక్ష్మాపూర్ ప్రాధమిక పాఠశాలను తీర్చిదిద్దాలని అటు గ్రామస్తులు ఇటు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకావడంతో వారి పట్టుదలను చూసి తనవంతు సాయంగా పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ ను అందచేశారు. అయితే ఆదివారం సెలవు రోజు అయినప్పటికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు కొంతమంది విద్యార్థులు సైతం పాఠశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ యువ నాయకులు క్యాతం మధుక్రిష్ణ మాట్లాడుతూ పాఠశాలకు తనవంతు సహాయంగా కంప్యూటర్ మరియు ప్రింటర్ విరాళంగా అందజేసినట్లు, విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు చూపిన బాటలో పయనించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- అధ్యాపక బృందాన్ని పూలమాలలు, మెమొంటోలతో సత్కరించిన పూర్వ విద్యార్థులు
- ఆనాటి మధుర జ్ఞాపకాలతో సందడి చేసిన పూర్వ విద్యార్థులు



**జయభేరి, ఏప్రిల్ 20:**

మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కన్నుల పండుగగా జరిగింది. 2009 10 విద్య సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఉన్నత పాఠశాలలో అపూర్వ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆనాడు పాఠాలు బోధించిన అధ్యాపక బృందం మరియు ప్రధానోపాద్యాయులు వసంత కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పూర్వ విద్యార్థుల బృందం కలిసి అధ్యాపక బృందాన్ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలతో సత్కరించారు. అనంతరం ఆనాడు చేసిన ఆటపాటలతో సందడి చేశారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక సందర్భంలో కలుసుకోవాలని ఈ సందర్భంగా వారు నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వసంత కుమారి, ఉపాధ్యాయులు తిరుమలేష్, గోపాల్ చారి, మహావీర్ సింగ్, వెంకట నర్సయ్య, ఆనంద్ జోషి, విజయలక్ష్మీ, రమాదేవి, హారతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికి 'భూ భారతి'

- రైతు – భూమి, బంధం తల్లి–బిడ్డ బంధం లాంటిది
- ధరణితో బాధపడ్డ రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా భూభారతి చట్టం
- ఇక భూమిపై భయాలు లేని భద్రత, హక్కుల భరోసా రైతన్నకు
- పేదల కన్నీటిని తుడిచేందుకు భూ భారతిని తీసుకువచ్చాం
- గతంలో బీఆర్ఎస్ పాలనలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా తీవ్ర ఇబ్బందులు
- రైతుల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు
- భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**జయభేరి, చందంపేట :**

చందంపేట మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన తెలంగాణ భూభారతి చట్టం2025' పై రైతుల అవగాహన సదస్సులో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పది సంవత్సరాల భూ దాహంతో, ధన దాహంతో ఈ రాష్ట్రాన్ని పురిటిలోనే దోచుకునే BRS అరాచక పాలన అనంతరం రాష్ట్ర ప్రజల దీవెనలతో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంది అన్నారు. సాగు యోగ్యమైన భూములను రైతులకు డి ఫారెస్ట్ పట్టాల రూపంలో అందించారు అని అన్నారు. అదే విధంగా అనేక గ్రామాలలో పేదలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను కూడా ఆన్లైన్ నమోదు చేయకపోవడంతో ఆ రైతులు తమ హక్కులను కోల్పోయారు అని గుర్తు చేశారు. ఆ తర్వాత వాటికి తిరిగి ఆన్ లైన్ లో చేర్చడానికి ప్రయత్నించగా,ధరణి తప్పులను సరిచేసి నిజమైన రైతులకు న్యాయం చేసే అవకాశం ధరణిలో లేని కారణంగా గత కొన్ని సంవత్సరాల నుండి ఈ ప్రాంత రైతులు తిరగని కార్యాలయం లేదు..మొక్కని నాయకుడు గాని అధికారి గాని లేదు...కానీ వాళ్ళ భూ సమస్యకు పరిష్కారం దొరకలేదు అని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భూభారతి చట్టం 100 ఏళ్ల వరకు భూ సమస్యలు లేకుండా చేస్తుందన్నారు. రైతుల పక్షపాతిగా, వారి సమస్యలు పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా నరకం అనుభవించారని, కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగారని, అధికారులు కూడా నిస్సహాలుగా ఉండిపోయారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. పేద రైతుల కన్నీళ్లను తుడిచే ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని రూపొందించామని, గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు న్యాయం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో రూ.8 లక్షల కోట్లు అప్పులు చేశారని, వారు చేసిన భాకీలకు అసలు, వడ్డీలు కడుతూనే.. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. రైతులు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసా ఇస్తున్నామని, సన్నాలకు రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రూ.500 సిలిండర్ రాయితీ, 200యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపు ద్వారా పేదలకు సన్న బియ్యం, పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ, ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు చెల్లింపు ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లను కల్పించాలనే ఉద్దేశంతో బీసీ కుల గుణన చేపట్టి, 42% రిజర్వేషన్లను కల్పిస్తూ చట్ట సభల్లో అమోదించుకున్నామని, అలాగే ఎస్సీ వర్గీకరణ చేసి తెలంగాణ భారతదేశంలో రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలను నెరవేర్చడం జరిగింది అని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ద్వారా పేదబిడ్డలకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పం తీసుకోవడం జరిగింది అని అన్నారు. రైతుకు, రైతు కూలీలకు ఇందిరమ్మ భరోసాగా ఎకరాకు, ఏడాదికి రూ.12 వేల ఆర్థిక భరోసా ఇవ్వడం జరిగింది అని అన్నారు. పేదవాడి ఆకలి తీర్చడమే కాదు... ఆరోగ్యం, ఆత్మగౌరవం కాపాడాలని సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టడం జరిగింది అని అన్నారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా "ఇందిరమ్మ ఇళ్ల" పథకాన్ని ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, SP శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, RDO రమణా రెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, PACS ఛైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, డాక్టర్ వేణుధర్ రెడ్డి, జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు, మండల అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్, ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, NSUI నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాలు

**జయభేరి, పరవాడ:**



ఎన్ టిపిసి సింహాద్రిలో సిఐఎస్ఎఫ్ నిర్వహించిన జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవం సోమవారం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ఎన్టిపిసి సింహాద్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్ శర్మ ముఖ్య అతిథిగావిచ్చేసారు అలాగే దీపిక లేడీస్ క్లబ్ (ఎన్ టి పి సి టౌన్‌షిప్) చైర్‌పర్సన్ నీతా శర్మ, ప్రముఖులు, ఎన్ టి పి సి సింహాద్రి సీనియర్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు హాజరయ్యారు. ఎన్ టిపిసి సింహాద్రి భద్రత, అగ్నిమాపక రక్షణలో సిఐఎస్ఎఫ్ సేవలు, పాత్రను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్ శర్మ ప్రశంసించారు. అగ్నిమాపక భద్రతా చర్యల ప్రాముఖ్యతను వివరించారు.సిఐఎస్ఎఫ్ యూనిట్ ఎన్టిపిసి సింహాద్రి అసిస్టెంట్ కమాండెంట్ (ఫైర్ వింగ్) రామ్ లఖన్ సింగ్ ఈ సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్టిపిసి ఉద్యోగులు, కార్మికులు, మహిళలు పాఠశాల పిల్లలకు అగ్నిమాపక భద్రతా చర్యలపై అగ్ని ప్రమాదాలను అదుపు చేయడం"పై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఎన్టిపిసి ఆస్తులను కాపాడడంలో ఎన్టిపిసి సింహాద్రిలో ఫైర్ వింగ్ చేసిన మంచి పని గురించి వివరించారు.ముగింపు కార్యక్రమానికి ముందు, ముఖ్య అతిథి, ఇతర ప్రముఖులు వివిధ విభాగాలలో డ్రాయింగ్ పోటీ, నినాద రచన, క్విజ్ & వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులతో సత్కరించారు. సిఐఎస్ఎఫ్ యూనిట్ ఎన్టిపిసి సింహాద్రి ఇన్‌స్పెక్టర్ (ఫైర్ వింగ్) రాజేష్ కుమార్, పలువురు ప్రతినిధులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ సమావేశం మందిరంలో బాధ్యతల స్వీకరణ

- వంటిమామిడి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా బాగానోల్ల విజయ, వైస్ ఛైర్మన్ గా కొడిత్యాల ప్రభాకర్ గుప్తా నియామకం
- త్వరలోనే.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లకు సన్మాన కార్యక్రమం

**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 21 :**



గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యులను నియమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా బాగనోల్ల విజయ మోహన్, వైస్ ఛైర్మన్ గా కోడిత్యాల ప్రభాకర్ గుప్త తో పాటు పలువురు సభ్యులను నియమిస్తూ సంబంధిత వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం వంటిమామిడి మార్కెట్ కమిటీ సెక్రటరీ రేవంత్ ఆధ్వర్యంలో ఛైర్మన్ గా బాగనోల్ల విజయ, వైస్ ఛైర్మన్ ప్రభాకర్ గుప్త, పలువురు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించగా, అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంటిమామిడి మార్కెట్ పరిధిలోని మండలాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం తోపాటు, పెద్ద ఎత్తున కూరగాయల సాగుకు సహకారం అందించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం మేరకు రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి ఆర్థికంగా తోడ్పాటు అందించనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా తమపై నమ్మకం ఉంచి వంటిమామిడి మార్కెట్ బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అయితే త్వరలోనే... వంటిమామిడి మార్కెట్ యార్డు ఆవరణలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరుల సన్మాన కార్యక్రమం ఉంటుందని వివరించారు. అనంతరం గజ్వేల్ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ నిమ్మ రంగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ బాధ్యులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు వారిని ఘనంగా సత్కరించారు.

## గొల్లపూడి పంచాయతీకి జాతీయ అవార్డు

**జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 21:**

ఏపీలోకి చెందిన గొల్లపూడి పంచాయతీకి ఆత్మనిర్భర్ పంచాయతీ అవార్డు దక్కింది. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండంలోని గొల్లపూడి పంచాయతీ జాతీయ అవార్డు కొల్లగొట్టింది. సొంత ఆదాయ వనరుల అభివృద్ధి విభాగంలో అవార్డుకు ఎంపికైంది. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ వద్దే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు ఉన్నాయని తెలిసిందే. పవన్ కళ్యాణ్ శాఖకు జాతీయ అవార్డు రావడంతో జనసేన శ్రేణులతో పాటు కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ పంచాయతీ అవార్డు 2025లో భాగంగా ఆత్మనిర్భర్ పంచాయతీ విభాగంలో ఈ నెల 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా అవార్డు ఇవ్వనున్నారు. బిహార్ లోని మధుబనిలో కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డుల అందజేత కార్యక్రమం జరగనుంది.




## శ్రీవారి మెట్టు మార్గంలో ప్రమాదం..


- ఓవర్ టేక్ చేస్తూ.. స్పాట్‌లో 13 మంది..

**జయభేరి, తిరుమల, ఏప్రిల్ 21:**

తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో ఘోర రొడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అయితే 13 మంది భక్తులను తీసుకెళుతూ ఒక ఆటో ఓవర్ టేక్ చేయబోయి అక్కడ ఎదురుగా వస్తున్న జీపును ఢోకొంది. అయితే ఇందులో 13 మంది భక్తులు ఉండగా.. అందులో బెంగుళూరుకు సంబంధించిన ఒక భక్తుడికి తీవ్రగాయాలయ్యాయి. శ్రీవారి నడక మార్గంలో ఇప్పటికే తిరుమలకు భక్తులు పెద్ద సంఖ్యలో వెళుతున్నారు. టైం స్లాట్ టోకెన్లను ఇస్తామంటు భక్తులను చాలా మంది ఆటో వాళ్లు దోచేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. ముఖ్యంగా శ్రీవారి నడక మార్గంలో భక్తులకు 5000 వరకు తెల్లవారు జామునటైం స్లాట్ టోకెన్లు ఇస్తారు. దీంతో పెద్ద సంఖ్యలో అక్కడ టోకెన్ల కోసం నడిచి వెళ్లడానికి ప్రయత్నిస్తుంటారు. దీన్ని ఆసరగా క్యాష్ చేసుకుంటున్న ఆటో డ్రైవర్లు అక్కడ ఉన్న టీటీడి సిబ్బందితో ఒక ఒప్పందం కుదుర్చుకుంటారు. ముఖ్యంగా ఆర్టీసి ప్రయాణికులను నేరుగా అక్కడికి తీసికెళ్లి టైం స్లాట్ టొకెన్ల క్యూలైన్లకు వదులుతారు. నడుచుకుంటు వెళ్లె భక్తుల, ఇతర భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. ప్రతి శుక్ర, శని, ఆదివారాల్లో ఈ పరిస్థితి తలెత్తుతుంది.తాజాగా వేసవి సెలవులు కావడంతో ఈ పరిస్థితిని క్యాష్ చేసుకోవడానికి ఆటో డ్రైవర్లె చూస్తున్నారు. ముఖ్యంగా తిరుపతి ఆర్టీసి బస్టాండ్ నుంచి అదే విధంగా రైల్వే స్టేషన్ నుంచి ఒక్కో ప్రయాణికుడని శ్రీవారి మెట్టు వద్దకు తీసుకెళ్లడానికి రూ.1000 వరకు వసులు చేస్తున్నారు. అయితే 13 మంది భక్తులను ఆటోలో ఎక్కించుకున్నాడు అంటే ఆ ఆటో పరిస్థితి ఎంటో మనం ఊహించుకోవచ్చు. అయితే 1000 రూ వసులు చేసి 800 అతను ఉంచుకొని.. మిగత 200 అక్కడ ఉన్న సెక్యూరిటి సిబ్బందికి అదే విధంగా శ్రీనివాస మంగపురంలో ఉన్న సెక్యూరిటి సిబ్బందికి ఇస్తారు.ఇలాంటి పరిస్థితుల్లో టీటీడి ఉన్నతాధికారులతో పాటు స్థానికంగా ఉన్న చంద్రగిరి పోలీసులు దృష్టి సారిస్తే తప్ప పూర్తి స్థాయిలో బయటపడే అవకాశం లేదు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, జీపు డ్రైవర్లు చేసే దందాకు ప్రైవేటు వ్యక్తిగత వాహనాల తోనూ, సుదూర ప్రాంతాల నుంచి భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 5000 టోకెన్లు అరగంటో అయిపోతున్నాయి అంటే ఇక్కడ బ్లాక్ మార్కెటింగ్ పెద్ద ఎత్తున జరుగుతున్నట్లు భక్తుల ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో టీటీడి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. అదే విధంగా భక్తుల యొక్క ప్రైవేటు వాహనాలను అనుమతించకుండా కేవలం ఆటోలను, జీపులను మాత్రమే లోపలికి అనుమతిస్తున్న పరిస్తితిలు.. వివిధ కారణాలు చేప్పి ప్రైవేటు వాహనాలను, సొంత వాహనాలను అనుమతించకుండ చర్యలు తీసుకుంటున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా చంద్రగిరి పోలీసులు అక్కడి చేరుకొని ఆటోడ్రైవరుతో పాటు జీపు డ్రైవరుపై కేసు నమోదు చేశారు. దీంతో ఆటోను RTO ఆఫీసుకు అప్పగిస్తున్నట్లు తెలిపారు.ఇదిలా ఉంటే.. తిరుపతి జిల్లా గూడూరు జాతీయ రహదారి పై ఇ రోజు తెల్లవారుజామున మిర్చి లోడుతో చెన్నై వెళ్తున్న లారీని వెనుక వైపు ధాన్యం లోడుతో వస్తున్న లారీ ఢీ కొట్టడంతో లారీ బోల్తా పడింది. వెనుక ఉన్న లారీలో ఉన్న డ్రైవర్, క్లీనర్ కు ముందు ఉన్న డ్రైవర్ కు తీవ్ర గయాలయ్యాయి విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డవారిని గూడూరు ఏరియా హాస్పిటల్ కు తరలించి, ఆ తరువాత మెరుగైన చికిత్స కోసం నెల్లూరు ఆసుపత్రికి తరలించారు అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. హైవే పై లారీ బోల్తా పడటంతో ఉదయం ట్రాఫిక్ పెరిగి పోయింది, దాన్ని క్లియర్ చేసేందుకు రోడ్డు పై పడున్న లారీని క్రేన్ తో తొలగించారు పోలీసులు.

# గ్రూప్ 1 పరీక్షపై కాంగ్రెస్ ఇరకాటం

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 21:**




తెలంగాణలో గ్రూప్1 పరీక్షల వ్యవహారం వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోను, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా గ్రూప్1 వివాదం మాత్రం కంటిన్యూ అవుతూనే ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 2011లో గ్రూప్1 పరీక్షలు సజావుగా జరిగి రిక్రూట్‌మెంట్ సైతం కంప్లీట్ అయింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత పోస్టుల భర్తీ కోసం ప్రయత్నాలు జరిగినా సక్సెస్ కాలేదు.బీఆర్ఎస్ హయాంలో 2022లో గ్రూప్ వన్ కోసం మొదటిసారిగా నోటిఫికేషన్ ను విడుదల చేసింది పబ్లిక్ సర్వీస్ కమిషన్. షెడ్యూలు ప్రకారం నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు దాదాపు 2.80 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఆ తర్వాత పేపర్ లీకేజీ అయిందనే బాంబు లాంటి వార్త రావడంతో పలు స్థాయిల్లో దర్యాప్తు జరిగిన అనంతరం చివరకు పరీక్షలను రద్దు చేస్తున్నట్టు కమిషన్ ప్రకటించింది. రెండోసారి ప్రిలిమ్స్‌ను 2023 జూన్‌లో నిర్వహించింది. బయోమెట్రిక్ విషయంలో సరైన నిబంధన పాటించలేదని, ఓఎంఆర్ షీట్స్ పైన హాల్ టికెట్ నెంబర్ లేదనే కారణంతో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా కమిషన్ వైఫల్యం బట్టబయలైంది. దీంతో ఆ పరీక్షలు మరోసారి రద్దయ్యాయి.ఇలా బీఆర్ ఎస్ హయాంలో గ్రూప్1 పరీక్ష పేపర్ లీక్ అయినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఈ అంశాన్ని రాజకీయ అస్త్రంగా వాడుకుందట. అప్పటి అధికార బీఆర్ఎస్ సర్కార్ ను ఇరుకునపెట్టేలా పెద్ద ఎత్తున ఆందోళనలు చేసింది. గ్రూప్1 పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో బీఆర్ ఎస్ సర్కార్ పెద్దల హస్తం ఉందని కాంగ్రెస్ ఆరోపించింది. అయితే మరోసారి గ్రూప్1 పరీక్ష నిర్వహించేందుకు బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రయత్నించినా విషయం కోర్టు పరిధిలోకి వెళ్లడం, అంతలోనే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడం జరిగింది.సీన్ కట్ చేస్తే..కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత కూడా గ్రూప్1 వివాదాలు కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. 2024 అక్టోబర్ లో. టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు 21వేల, 75 మంది హాజరైతే.. ఫలితాలు ప్రకటించే సమయానికి 21వేల, 85 మంది అభ్యర్థులు ఉన్నారని ప్రకటించడం వివాదాస్పదమైంది. మొత్తం 46 సెంటర్లు ఏర్పాటు చేస్తే 15 సెంటర్ల నుంచే మొత్తం టాపర్లు ఉండటం, మిగతా సెంటర్ల నుంచి ఒక్కరంటే ఒక్కరూ లేకపోవడంపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి.టాప్500లో కోఠి మహిళా కాలేజీ సెంటర్‌లో రాసిన అభ్యర్థులే 75 మంది ఎంపికవ్వడంపై అనుమాలకు తావిచ్చింది. టాప్100, టాప్500లో ఒక్క తెలుగు మీడియం అభ్యర్థి కూడా లేరని అభ్యర్దులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీజీపీఎస్సీ గ్రీవెన్స్‌సెల్‌ను వెయ్యి మంది ఆశ్రయిస్తే ఇప్పటి వరకు ఒక్కరికి కూడా సమాధానమివ్వలేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రూప్1 అంశాన్ని ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ ఎస్ సీరియస్ గా తీసుకుందట. గతంలో తాము అధికారంలో ఉన్న సమయంలో తమ సర్కార్ ను టార్గెట్ చేసిన కాంగ్రెస్ ను ఇప్పుడు ఇరకాటంలో పెట్టాలని డిసైడ్ అయ్యిందట. అందుకే ఓ వైపు గ్రూప్1 అభ్యర్థులకు మద్దుతు ఇస్తూనే, మరోవైపు కోర్టుల్లో కేసులను కూడా దాఖలు చేస్తోంది బీఆర్ ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ ఆందోళనలకు కూడా సిద్ధమవుతోందన్న టాక్ విన్పిస్తోంది.అధికార కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు చెందిన వారికి దొడ్డిదారిన గ్రూప్1 ఉద్యోగాలు ఇచ్చే కుట్ర జరిగిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. గ్రూప్1 పరీక్ష నిర్వహణలో మొత్తం 21 ఉల్లంఘనలు జరిగాయని ఆరోపిస్తున్న బీఆర్ఎస్..కోర్టును ఆశ్రయించేందుకు రెడీ అవుతుందట. దీంతో ఇప్పుడు గ్రూప్1 వ్యవహారమంతా ఇప్పుడు రాజకీయాల చుట్టే తిరుగుతోంది. మరి చివరికి ఈ వ్యవహారం ఎటు మలుపు తిరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది.



## అలా చేయకపోతే.. నష్టపోయేది రైతులే: తుమ్మల

**జయభేరి, నిజామాబాద్, ఏప్రిల్ 21:**

తెలంగాణకు పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నిజామాబాద్‌లో రైతు మహోత్సవాన్ని ఆయన మరో మంత్రి జూపల్లితో కలిసి ప్రారంభించారు. పసుపు పంటకు మద్దతు వస్తేనే.. పసుపురైతు తలెత్తుకుని ఉండగలడు అని పేర్కొన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటివచ్చే రాష్ట్రం మరొకటి లేదని.. రైతులకు రూ.2 లక్షలు వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు.కొన్ని కారణాల వల్ల రైతు భరోసా అర్థంతరంగా నిలిచిపోయిందని అన్నారు. మిగిలిన రైతులకు కూడా త్వరలో రైతుభరోసా నిధులు ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన మిగతా అన్ని పథకాలను నిలిపివేసిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు వ్యవసాయ మంత్ర పరికరాలను ఇవ్వలేదని.. ఈ ప్రభుత్వం ఇస్తోందని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. నష్టాలు వస్తున్నప్పటికీ.. అన్ని పంటలను మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనగోలు చేస్తోందని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగు చాలా పెరగాల్సి ఉంది... ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నది పేర్కొన్నారు.ఆయిల్‌పామ్ సాగు చేయకపోతే రైతులే నష్టపోయే పరిస్థితి వస్తుంది తెలిపారు. 4 ఎకరాల వరి సాగుతో వచ్చే లాభం ఎకరం అయిల్‌పామ్ తోటలో వస్తుందని.. దేవరకొండలో ఒక రైతు కుంకుడుకాయల సాగుతో రూ.6 లక్షలు సంపాదిస్తున్నారని వివరించారు.



## క్రైస్తవ మతగురువు పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

**జయభేరి, వాటికన్ ఏప్రిల్ 21:**

క్రైస్తవ మతగురువు పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూశారు. ఈ విషయాన్ని వాటికన్ అధికారికంగా ధృవీకరించింది. ఫిబ్రవరిలో శ్వాసకోస సమస్యలతో పోప్ ఆస్పత్రిలో చేరారు. వాటికన్ సిటీలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. 1936 డిసెంబర్ 17న అర్జెంటీనాలో ఆయన జన్మించారు. 2013 మార్చి 13న ఆయన 266వ పోప్‌గా ఎన్నికయ్యారు. అమెరికా నుంచి పోప్‌గా ఎన్నికైనా మొట్ట మొదటి వ్యక్తిగా పోప్ నిలిచారు. ఈస్టర్ సందర్భంగా ఆదివారం ఆయన సందేశం కూడా ఇచ్చారు. పోప్ మృతితో ఆయన క్రైస్తవులు శోకసంద్రంలో మునిగిపోయారు. తదుపరి పోప్‌ను రహస్య ఓటింగ్ ద్వారా కార్డినల్స్ కాలేజ్ ఎంపిక చేయనుంది.

## రాజేంద్రనగర్ లో దోపిడి

- కత్తులతో బెదిరించి ఆరు తులాల బంగారం చోరి

**జయభేరి, రంగారెడ్డి:**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టపగలే దొంగలు బరితెగించారు. బండ్లగూడ జాగీర్ P&T కాలనీ లోని షాకేర్ అలీ అనే వ్యక్తి ఇంట్లోకి స్విఫ్ట్ కారులో వచ్చిన 5 మంది సభ్యుల దొంగల ముఠా ఇంట్లోకి చొరబడ్డారు. షాకేర్ అలీ,తబసుమ్ దంపతులను కత్తులతో బెదిరించి బీరువాలో ఉన్న 6 తులాల బంగారం,20 తులాల వెండి,20 వేల రూపాయల నగదు రెండు సెల్ ఫోన్లు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన రాజేంద్రనగర్ పోలీసులు నిందితుల కోసం 5 బృందాలతో గాలిస్తున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. సీసీ పుటేజీ ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నామన్నారు.

## డిబిఆర్ మిల్లులో మహిళ అస్తిపంజరం



**జయభేరి, హైదరాబాద్:**

లోయర్ ట్యాంక్ బండ్ డిబిఆర్ మిల్లులో దోమలగూడ పోలీసులు గుర్తుతెలియని మహిళ మృతదేహం స్వాధీనం చేసుకున్నారు. ఆరు నెలల క్రితం హత్య చేసి డిబిఆర్ మిల్ మూడో అంతస్తులు ఉన్న సంపులో దుండగులు పడవేసినట్లు అనుమానిస్తున్నారు. మహిళ మృతదేహం అస్తిపంజరంగా మారింది. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. డిబిఆర్ మిల్లులో నీటి సంపులో మహిళా మృతదేహాన్ని సెక్యూరిటీ చూసి పోలీసులకు సమాచారం అందించారు.

## "అమృత వర్షిణి ఆర్ట్స్ " సినీ సంగీత స్వర సమీరాలు

**జయభేరి, రామ్ కోటి :**




అమృత వర్షిణి నాగ భూషణ్ గార్ల నిర్వహణలో నిర్విరామంగా కొనసాగుతున్న ''అమృత వర్షిణి ఆర్ట్స్'' సినీ సంగీత స్వర సమీరాలు సీజన్ 8 సరిగా స్టూడియో సుల్తాన్ బజార్, హైదరాబాద్ లో ఉదయం 9 గంల నుంచి నైట్ 9 గంల వరకు నిర్విరామంగా ఎంతో కోలాహలంగా జరిగింది. విభిన్నమైన పాటలతో గాయని గాయకులు అద్భుతంగా పాడి శ్రోతలను అలరించారు. ప్రతి సీజన్ లో గాయకులను చేరదీసి వారికి చక్కని వేదికను ఏర్పాటు చేస్తూ ప్రోత్సహిస్తున్న అమృత వర్షిణి నాగ భూషణ్ దంపతులను గాయని గాయకులు ఎంతగానో ప్రశంసించారు. అనర్గళంగా మాట్లాడుతూ.. వాక్యాతగా శ్రీ కూడా.. సింగర్స్ అందరిని ప్రోత్సహిస్తూ.. నవ్విస్తూ.. ఈవెంట్ కి ఒక కళ తెచ్చి మా అందరిని.. ఆనందింప చేసారు. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన గాయకులు చాలా ఆనందాన్ని వ్యక్తం చేసారు. గాయని గాయకులకు జ్ఞాపికలను గాయకుడు నాగరాజ్ అందించి వారి సహృదయాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం ఎంత దిగ్విజయంగా విజయ వంతం కావడానికి సహకరించిన గాయని గాయకులందరికి అమృత వర్షిణి కృతజ్ఞతలు తెలియ జేశారు.


# దానం మాటిక్కడ.. మనస్సు అక్కడ...

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 21:**

బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి దానం నాగేందర్ ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.. పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అంత చేసినా పార్టీలో తగిన ప్రాధాన్యత దొరకడం లేదని తెగ ఫీలై పోతున్నారంట.. అందుకే ఏఐసీసీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ గాంధీభవన్ లో నిర్వహిస్తున్న సమీక్షా సమావేశాలకు సైతం దూరంగా ఉంటున్నారంట? దాంతో ఇప్పుడు మాజీ మంత్రి దానం రాజకీయ భవితవ్యంపై పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద చర్చ జరుగుతోందిప్పుడు.ఫైర్ బ్రాండ్‌గా పేరుంది.. అధికార పార్టీ లో ఉన్నా.. ప్రతిపక్ష లో ఉన్న ఆయన తీరే సెపరేటు.. ఏది రైట్ అనిపిస్తే అదే మాట్లాడుతారు...ఏది కరెక్ట్ అనిపిస్తే అదే చేస్తారు.. ఆ దూకుడుతోనే బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచినా.. ఓవర్‌నైట్ కాంగ్రెస్‌లోకి వచ్చేశారు .. కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్‌పై ఎంపీగా కూడా పోటీ చేశారు.. ఇంతకీ ఎవరి గురించి మాట్లుడుకుంటున్నామో మీకు ఇప్పటికే అర్థమైపోయి ఉంటుంది.. ఎస్ ఆయన ఎవరో కాదో ఖైరతాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దానం నాగేందర్. హైదరాబాద్‌లో దానం నాగేందర్ హవా మాములుగా ఉండేది కాదు. ఏ కార్యక్రమం చేపట్టినా? ఏం మాట్లాడినా? దానం మార్క్ కనబడుతుండేది.. అలాంటి దానం సడన్ గా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోవడం హాట్‌టాపిక్‌గా మారిందిప్పుడు గత ఎన్నికల్లో ఖైరాతాబాద్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్‌లోకి వచ్చేశారు. 2004లో టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచి అప్పుడు కాంగ్రెస్ పవర్‌లోకి రావడంతో పార్టీ మార్చేసిన చరిత్ర ఆయనది. తర్వాత కాంగ్రెస్‌లో ఉంటూ గులాబీ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ మార్చేశారు. అదే సీన్ మళ్లీ రిపీట్ చేసి మళ్లీ కాంగ్రెస్ పంచకు చేరారు. కాంగ్రెస్ బీ ఫామ్‌పై ఎంపీగా పోటీ చేస్తే అనర్హత పడుతుందని తెలిసినా సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. గెలిస్తే ఓకే.. ఓడిపోయినా పార్టీలో పరపతి పెరిగి, అనుకున్నది సాధించుకోవచ్చని ఆయన లెక్కలు వేసుకున్నారంట. తీరే చూస్తే దానం నాగేందర్ ఏది అడిగినా పార్టీ పెద్దలు పెద్దగా పట్టించుకోవడం లేదంట. ఎలాంటి ప్రపోజల్స్ పెట్టినా పట్టించుకోవడం లేదట. దీర్ఘకాలం తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు హైదరాబాద్ సిటీ పరిధిలో మాత్రం ఎమ్మెల్యే లేరు. ఆ లెక్కలతో పార్టీలోకి వస్తే మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఇప్పుడు పట్టించుకోవడం లేదనే చర్చ దానం వర్గీయుల్లో నడుస్తోందిఆ క్రమంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా తీసుకొని హైడ్రాకి రూపకల్పన చేసింది. హైడ్రా పనితీరుపై దానం బహిరంగంగానే ఘాటుగా విమర్శలు చేశారు. పేద ప్రజల జోలికి వస్తే ఊరుకోబోమని... ఎమ్మెల్యేగా అది తన బాధ్యతంటూ పెద్ద పెద్ద డైలాగులు చెప్పారు. హైడ్రా విషయంలో దానం దూకుడు ప్రభుత్వానికి కొంత మైనస్ అయిందనే టాక్ ఉంది. దానికి తగ్గట్లే దానం వ్యాఖ్యల తర్వాత మరికొందరు హైడ్రాకు వ్యతిరేకంగా నోరు విప్పారు.ఆ నోటి దూకుడు వల్లే కాంగ్రెస్ పెద్దలు దానం నాగేందర్‌ను పట్టించుకోవడం మానేశారంట. ఒక దశలో దానం తిరిగి బీఆర్ఎస్ గూటికి వెళ్తారనే ప్రచారం కూడా రాజకీయ వర్గాలో వినిపించింది. హోర్టింగులు, ఫ్లెక్సీలతో తెగ హడావుడి చేస్తారు. పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి నానా పాట్లు పడతారు. దివంగత వైఎస్ హయాంలో మంత్రిగా పనిచేసినప్పటి నుంచి ఆయన హడావుడి అలాగే ఉండేది. తాజాగా ఏఐసిసి పిలుపు ఇచ్చిన కార్యక్రమానికి దానం నాగేందర్ దూరంగా ఉన్నారు. నేషనల్ హెరల్డ్ పత్రిక వివాదం కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ చార్జ్‌షీట్లో చేర్చింది. దానికి వ్యతిరేకంగా ఏఐసీసీ దేశ వ్యాప్తంగా ధర్నా, నిరసన కార్యక్రమాలకు పిలుపు ఇచ్చింది. అందులో భాగంగా హైదరాబాద్ లో ఈడీ కార్యాలయం ముందు తెలంగాణ కాంగ్రెస్ నేతలు పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఆ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి వక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు . కానీ దానం మాత్రం ఆ కార్యక్రమానికి డుమ్మా కొట్టారు.మరోవైపు మీనాక్షి నటరాజన్, మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీభవన్లో పార్లమెంట్ సెగ్మెంట్ల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ సమావేశం కూడా జరిగింది. ఈ సమావేశానికి కూడా దానం నాగేందర్ అటెండ్ అవ్వలేదు. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా దానం నాగేందర్ పోటీ చేశారు. ఈ సమావేశాలకు కాంటెస్టెడ్ అభ్యర్థులతో పాటు, ముఖ్యనాయకులు హాజరు కావాలని పార్టీ చెప్పింది కానీ అలాంటి కీలక సమావేశానికి సైతం దానం దూరంగా ఉన్నారు.దాంతో దానం నాగేందర్ వైఖరి కాంగ్రెస్‌లో హాట్ టిపిక్‌గా మారింది. దానం కిదర్ హై అన్న చర్చ నడుస్తోంది. ఏది ఏమైనా దానం నాగేందర్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారానికి మరింత బలం చేకుర్చిన్నట్లైంది. మరి చివరకు దానం దారేటు? పార్టీ లో కొన సాగుతారా... లేక మరోసారి ఏదైనా సంచలన నిర్ణయం తీసుకుంటారా? అన్న ఆసక్తి పొలిటిక్స్ సర్కిల్స్‌లో నెలకొంది.

## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు

- 3 రోజులు మద్యం షాప్స్ బంద్





**జయభేరి, హైదరాబాద్ ఏప్రిల్ 21:**

నగరంలోని మందుబాబులకు ఇది షాకింగ్ న్యూస్. ఈ నెల 23వ తేదీన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం (ఏప్రిల్ 21) సాయంత్రం 4 గంటల నుంచి బుధవారం (ఏప్రిల్ 23) సాయంత్రం 6 గంటల వరకూ మద్యం అమ్మకాలు బంద్ కానున్నాయి. వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లు, క్లబ్‌లు మూసి వేయాలని పోలీసులు అదేశాలు జారీ చేశారు. తిరిగి బుధవారం సాయంత్రం నుంచి ప్రారంభం కానున్న మద్యం అమ్మకాలు.. శుక్రవారం ఆగిపోనున్నాయి. శుక్రవారం ఎన్నికల కౌంటింగ్ కారణం మళ్లీ అన్ని మద్యం షాపులు బంద్ అవుతాయి.

## ఝార్ఖండ్లో ఎన్‌కౌంటర్.. ఎనిమిది మంది మావోలు మృతి

- ఎన్‌కౌంటర్ లో కోటి రివార్డు ఉన్న మావోయిస్టు కీలకనేత ప్రయాగ్ మాంఝీ హతం



**జయభేరి, రాంచీ, ఏప్రిల్ 21:**

ఝార్ఖండ్ రాష్ట్రం బొకారో జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగింది. లాల్‌పానియా ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఎనిమిది మంది మావోలు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కీలకనేత ప్రయాగ్ మాంఝీ అలియాస్ వివేక్ పుచన, నాగ మాంఝీ, కరన్, లెతర హతమయ్యారు. ప్రయాగ్ మాంఝీ పేరు మీద కోటి రూపాయల రివార్డు ఉంది. మృతి చెందిన ఎనిమిది మందిలో అరవింద్, రామ్ మాంఝీలపై కూడా పది లక్షల రూపాయల రివార్డులు ఉన్నాయని పోలీసులు ప్రకటించారు. మావోయిస్టు అగ్రనేత ప్రయాగ్ మాంఝీ దాదాపులో వందకు పైగా దాడులలో పాల్గొన్నట్టు సమాచారం. ఝార్ఖండ్, బిహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలలో అతడిపై 50కి పైగా కేసులు ఉన్నాయి. కేంద్ర కమిటీ సభ్యుడైన మాంఝీ ప్రస్తుతం ప్రశాంత్ హిల్స్ కేంద్రంగా విధులు నిర్వహిస్తున్నాడు.పరస్నాథ్ ప్రాంతంలోకి మాంఝీ ప్రవేశించినట్టు పోలీసులకు సమాచారం రావడంతో సోమవారం తెల్లవారుజామున సిఆర్‌పిఎఫ్, పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. పోలీసులు రాకను గమనించిన మావోయిలు కాల్పులు జరపడంతో భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో మాంఝీతో సహా ఎనిమిది మావోలు చనిపోయారు. మిగిలిన మావోలు అడవిలోకి పారిపోయారని భద్రతా బలగాలు ప్రకటించాయి. ఘటనా స్థలం నుంచి భారీగా మందుగుండు సామాగ్రి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. 2024లో సంవత్సరంలో ప్రయాగ్ మాంఝీ భార్య జయా మాంఝీకి క్యాన్సర్ వ్యాధి రావడంతో చికిత్స తీసుకోవడానికి ఆస్పత్రికి వచ్చారు. అప్పుడు ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జయా మాంఝీ మృతి చెందారు.



# చుండ్రు తగ్గాలన్నా.. జుట్టు పెరగాలన్నా..

## టమాటాలను ఇలా వాడితే మ్యాజిక్ చూస్తారు..!

- ప్రస్తుత కాలంలో జుట్టు రాలడం అనేది ఒక సాధారణ సమస్యగా మారిపోయింది. చాలా మంది చిన్న వయసులోనే జుట్టు రాలిపోవడం, తెల్ల వెంట్రుకల సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. మీరు కూడా ఇదే సమస్యతో బాధపడుతూ ఉంటే టమాటా రసంతో మీ రాలిపోయిన జుట్టు స్థానంలో తిరిగి పెరిగేలా చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. టమాటాలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి వెంట్రుకలకు పోషణను అందిస్తాయి. జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి. ఊడిపోతున్న జుట్టు స్థానంలో తిరిగి వెంట్రుకలు మొలిచేలా చేస్తాయి.

టమాటా రసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. జుట్టు పెరుగుదలకు అత్యవసరమైన ప్రోటీన్ కొలాజెన్ ను అందిస్తుంది. టమాటాలో లైకోపీన్ ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని అడ్డుకుంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తుంది.

టమాటాలో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. ఇది సెబమ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది ఆరోగ్యకరంగా జుట్టు పెరిగేలా చేస్తుంది. అలాగే టమాటా లో ఉండే బయోటిన్, జింక్ వంటివి జుట్టు బలాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి జుట్టు పలుచబడకుండా తిరిగి పెరిగేలా చేస్తాయి.



టమాటాల్లో సహజమైన ఆమ్లాలు ఉంటాయి. ఇవి మాడు పీహెచ్ బ్యాలెన్స్ నిర్వహించడానికి ఉపయోగపడతాయి. చుండ్రును తగ్గించి జుట్టు తిరిగి పెరగడానికి మేలు చేస్తాయి. టమాటా ఉపయోగించడం వల్ల ఇందులో విటమిన్ సి హెయిర్ ఫోలికల్స్ బలంగా మారుస్తాయి. అంతేకాదు టమాటాలు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఫ్రీర్యాడికల్ డ్యామేజ్ కాకుండా కాపాడుతాయి. టమాటా పీహెచ్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి. ఆక్సిడేటివ్స్ స్ట్రెస్ నుంచి కాపాడుతుంది. చుండ్రును తక్షణమే తగ్గించేస్తుంది.

టమాటాను కలబందతో కూడా కలిపి జుట్టు అంతటికీ అప్లై చేయొచ్చు. ఇలా చేయడం వల్ల చుండ్రు తగ్గిపోతుంది. ఇందుకోసం రెండు స్పూన్ల టమాటా రసాన్ని తీసుకోండి. దీనిలో ఒక టేబుల్ స్పూన్ అలోవెరా జెల్ కలపండి. ఇది పేస్ట్ లాగా అవుతుంది. ఈ మెత్తని పేస్ట్‌ను జుట్టుకు బాగా పట్టించాలి.. 45 నిమిషాల పాటు అలా వదిలేయండి. ఆ తర్వాత తలస్నానం చేసి శుభ్రం చేసుకోండి. కలబంద నెత్తి మీద ఉన్న చర్మాన్ని శుభ్రం చేసి ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది. జుట్టు తిరిగి పెరగడాన్ని ప్రోత్సహిస్తుంది.

టమాటా ఆలివ్ ఆయిల్ తో కూడా మాస్క్ వేసుకోవచ్చు. ఇందుకోసం టమాటాలను చిన్న ముక్కలుగా కోసి మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. వాటిని ఒక క్లాత్ లో వేసి పిండితే రసం బయటికి వస్తుంది. ఈ రసాన్ని ఒక చిన్న గిన్నెలోకి తీసుకోవాలి. మీరు కావాలంటే ఈ రసాన్ని నేరుగా మీ జుట్టుకు పట్టించుకోవచ్చు. వేళ్ళతో వృత్తాకారంలో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట పాటు అలా వదిలేసి గోరు వెచ్చని నీటితో... తేలికపాటి షాంపుతో జుట్టు వాష్ చేసుకోవాలి. వారానికి రెండుసార్లు ఇలా చేస్తే మార్పును మీరే గమనిస్తారు.





# గుజరాత్ గెలుపు జోరు

## సొంత ఇలాఖాలో కోల్‌కతాకు చుక్కెదురు

- కోల్‌కతాపై ఘన విజయం
- గిల్, సుదర్శన్ విజృంభణ
- గుజరాత్ బౌలర్ల సమిష్టి ప్రదర్శన

**జయభేరి, కోల్‌కతా:**

ఐపీఎల్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ ప్రయాణం పడుతూ లేస్తూ సాగుతున్నది. ఒక మ్యాచ్ గెలుస్తూ, మరో మ్యాచ్‌లో ఓడుతున్న కోల్‌కతా మళ్లీ అదే పంథాను అనుసరించింది. సొంత ఇలాఖాలో కోల్‌కతాకు మరోమారు చుక్కెదురైంది. సోమవారం ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన పోరులో గుజరాత్ టైటాన్స్(జీటీ) 39 పరుగుల తేడాతో కోల్‌కతాపై ఘన విజయం సాధించింది. తొలుత కెప్టెన్ శుభ్‌మన్ గిల్(55 బంతుల్లో 90, 10ఫోర్లు, 3సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీకి తోడు సాయి సుదర్శన్(36 బంతుల్లో 52, 6ఫోర్లు, సిక్స్) సమయోచిత ఇన్నింగ్స్‌తో గుజరాత్ 20 ఓవర్లలో 198/3 స్కోరు చేసింది. వీరిద్దరు తొలి వికెట్‌కు 114 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అరోరా, రానా, రస్సెల్ ఒక్కో వికెట్ తీశారు. లక్ష్యఛేదనలో కోల్‌కతా 20 ఓవర్లలో 159/8 స్కోరు చేసింది. కెప్టెన్ రహానే(50) అర్ధసెంచరీ మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్‌ఖాన్ రెండేసి వికెట్లతో కోల్‌కతా పతనంలో కీలకమయ్యారు. గిల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

టాస్ గెలిచిన కోల్‌కతా కెప్టెన్ రహానే బౌలింగ్ ఎంచుకున్నాడు. తాను తీసుకున్న నిర్ణయం తప్పని తెలుసుకోవడానికి రహానేకు పెద్దగా సమయం పట్టలేదు. బ్యాటింగ్‌కు బాగా అనుకూలిస్తున్న పిచ్‌పై గుజరాత్ ఓపెనర్లు గిల్, సుదర్శన్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. కోల్‌కతా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ఈ ద్వయం బౌండరీలతో విజృంభించారు. ఆరోరా మూడో ఓవర్‌లో సుదర్శన్ రెండు ఫోర్లతో చెలరేగగా, మరోవైపు తానేం తక్కువ కాదన్నట్లు గిల్ కూడా చెలరేగాడు.

రానాను లక్ష్యంగా చేసుకుంటూ ఐదో ఓవర్‌లో వరుసగా రెండు ఫోర్లతో ఇన్నింగ్స్‌కు ఊపు తీసుకొచ్చాడు. దీంతో పవర్‌ప్లే ముగిసేసరికి గుజరాత్ వికెట్ కోల్పోకుండా 45 పరుగులు చేసింది. ఎక్కడా జోరు తగ్గించని గిల్..అలీ వేసిన 7వ ఓవర్‌లో వరుసగా 6,4, 4 బాదడంతో 17 పరుగులు వచ్చి చేరాయి. బౌలింగ్ మార్పుగా వచ్చిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని గిల్, సుదర్శన్ విడిచిపెట్టలేదు. ఈ క్రమంలో ఇద్దరు పోటాపోటీగా పరుగులు సాధించే ప్రయత్నం చేశారు.

బంతి తేడాతో గిల్, సుదర్శన్ అర్ధసెంచరీ మార్క్ అందుకున్నారు. ఇన్నింగ్స్ దూసుకెళుతున్న తరుణంలో సుదర్శన్‌ను రస్సెల్ ఔట్ చేసి కోల్‌కతాకు బ్రేక్ ఇచ్చాడు. దీంతో తొలి వికెట్‌కు 114 పరుగుల పార్ట్‌నర్‌షిప్‌నకు బ్రేక్‌పడింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన బట్లర్(41 నాటౌట్).. గిల్‌కు జతకలిశాడు. బట్లర్‌ను అండగా చేసుకుంటూ గిల్ మరింత చెలరేగాడు. దీంతో గుజరాత్ ఇన్నింగ్స్ ఊపందుకుంది. 18వ ఓవర్‌లో గిల్ ఔట్ కావడం, ఆ వెంటనే రాహుల్ తెవాటియా(0)కూడా పెవిలియన్ చేరారు. ఆఖర్లో బట్లర్, షారుఖ్‌ఖాన్(11 నాటౌట్) బ్యాట్లు ఝులిపించడంలో విఫలం కావడంతో ఆఖరి 5 ఓవర్లలో గుజరాత్ 59 పరుగులకే పరిమితమైంది.

నిర్దేశిత లక్ష్యఛేదనలో కోల్‌కతా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది.

ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న వికెట్‌కీపర్, బ్యాటర్ గుర్బాజ్ ( 1) ఘోరంగా విఫలం కాగా, నరైన్ (17), వెంకటేశ్ (14), రింకూసింగ్ (17), రస్సెల్ (21), రమణ్‌దీప్‌సింగ్(1), అలీ(0) తీవ్రంగా నిరాశపరిచారు. చెత్త షాట్లకు పోయిన కోల్‌కతా బ్యాటర్లు మూల్యం చెల్లించుకున్నారు. వచ్చిన బ్యాటర్లు వచ్చినట్లు పెవిలియన్‌కు క్యూ కట్టడంతో సాధించాల్సిన రన్‌రేట్ అంతకంతకూ పెరుగుతూ పోయింది. ఇదే అదనుగా గుజరాత్ బౌలర్లు ఒత్తిడి పెంచడంతో కోల్‌కతా బ్యాటర్లు నిలదొక్కుకోలేకపోయారు. ఆఖర్లో రఘువంశీ(27 నాటౌట్) ఒంటరి పోరాటం జట్టును గెలిపించలేకపోయింది.

**సంక్షిప్త స్కోర్లు**

గుజరాత్: 20 ఓవర్లలో 198/3(గిల్ 90, సుదర్శన్ 52, రస్సెల్ 1/13, అరోరా 1/44), కోల్‌కతా: 20 ఓవర్లలో 159/8(రహానే 55, రఘువంశీ 27 నాటౌ, ప్రసిద్ధ్ 2/25, రషీద్ 2/25)






# ఏ దేశమేగినా..

## భారతీయ మూలాలు మర్చిపోని ఉషా వాన్స్

- ఇకపోతే, వీరి పర్యటనలో భాగంగా ఢిల్లీలో అధికారిక సమావేశాల తర్వాత, వాన్స్ కుటుంబం ఏప్రిల్ 22న జైపూర్, ఏప్రిల్ 23న ఆగ్రాలో పర్యటిస్తారని తెలిసింది. ఇప్పటికే తాజ్ మహల్ వద్ద ఏర్పాట్లు జరుగుతున్నాయని సమాచారం. మరో వైపు ఉషా వాన్స్ స్వగ్రామమైన ఆంధ్రప్రదేశ్‌లోని వడ్లూరు గ్రామంలో కూడా సంబరాలు జరుపుకుంటున్నారు.

అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తన భార్య ఉషా వాన్స్, వారి పిల్లలతో కలిసి నాలుగు రోజుల పర్యటన కోసం భారత్‌లో అడుగుపెట్టారు. ఈ రోజు ఉదయం న్యూఢిల్లీలో విమానం దిగిన వీరు భారత్ పట్ల తమకున్న అభిమానాన్ని, భారతీయ మూలాలను స్పష్టంగా కనిపించేలా వీరి రాక ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. మన దేశంలో అడుగుపెట్టిన ఉషా వాన్స్, వారి పిల్లలు ఇండియన్స్ అనిపించుకున్నారు. పిల్లలు ముగ్గురూ భారతీయ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఉషా పాశ్చాత్య లుక్‌లో ఉన్నప్పటికీ అందమైన సాంప్రదాయ దుస్తుల్లో వారు విమానం దిగారు. ఇప్పుడు వారి ఫోటోలు ఇంటర్‌నెట్‌లో వేగంగా చక్కర్లు కొడుతున్నాయి. నెటిజన్లు పెద్ద సంఖ్యలో జెడి వాన్స్ దంపతులను ప్రశంసిస్తున్నారు. సోమవారం ఉదయం న్యూఢిల్లీలో దిగిన అమెరికా వైస్ ప్రెసిడెంట్ జెడి వాన్స్ తన భార్య ఉషా వాన్స్ దంపతులకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఘన స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా భారతదేశంలో అడుగుపెట్టిన వాన్స్ దంపతుల వస్త్ర ధారణ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా ఉంది. ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ నేవీ బ్లూ కలర్ సూట్ ధరించి ఎర్రటి టై వేసుకున్నారు. ఉషా వాన్స్ రెడ్‌కలర్ లాంగ్ ఫ్రాక్‌పై వైట్ కలర్ బ్లేజర్‌లో కనిపించారు. అయితే, ఇక్కడ మరింత స్పెషల్ అట్రాక్షన్ వారి పిల్లలే.. వాళ్ళ ముగ్గురు పిల్లలు భారతీయ దుస్తుల్లో కనిపించి అందరినీ ఆకట్టుకున్నారు. అబ్బాయిలు ఇవాన్, వివేక్ నీలం, పసుపు రంగు కుర్తా పైజామా ధరించి ఉండగా, చిన్నారి మారిబెల్ నీలిరంగు అనార్కలి డ్రెస్‌లో చూడ ముచ్చటగా ఉన్నారు. సాంప్రదాయ భారతీయ దుస్తులలో విమానం దిగినప్పుడు చాలా ఆకర్షణీయంగా కనిపించారు. వారి తల్లి మూలాలను స్పష్టంగా చూపించారు. ఇకపోతే, వీరి పర్యటనలో భాగంగా ఢిల్లీలో అధికారిక సమావేశాల తర్వాత, వాన్స్ కుటుంబం ఏప్రిల్ 22న జైపూర్, ఏప్రిల్ 23న ఆగ్రాలో పర్యటిస్తారని తెలిసింది. ఇప్పటికే తాజ్ మహల్ వద్ద ఏర్పాట్లు జరుగుతున్నాయని సమాచారం. మరో వైపు ఉషా వాన్స్ స్వగ్రామమైన ఆంధ్రప్రదేశ్‌లోని వడ్లూరు గ్రామంలో కూడా సంబరాలు జరుపుకుంటున్నారు.




# దేశంలోనే అతిపెద్ద మహిళా కాప్ ఫ్రాంచైజీ

యష్‌రాజ్ ఫిల్మ్‌స్‌వారి 'మర్దానీ' ఫ్రాంచైజీ ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఈ పదేళ్ల లో వచ్చిన రెండు సీజన్లూ బ్లాక్‌బస్టర్‌స్‌గా నిలిచాయి. దేశంలోని అతిపెద్ద మహిళా కాప్ ఫ్రాంచైజీగా 'మర్దానీ' రికార్డులకెక్కింది. ప్రస్తుతం 'మర్దానీ' మూడో సీజన్‌కు సంబంధించిన అప్‌డేట్‌ను మేకర్స్ విడుదల చేశారు.

న్యాయంకోసం నిస్వార్థంగా పోరాడే డేర్ డెవిల్ శివానీ శివాజీరాయ్‌గా రాణీముఖర్జీ మళ్లీ ఈ 'మర్దానీ 3'లో కనిపించనున్నారనీ, వచ్చే ఏడాది ఫిబ్రవరి 27న హోలీ పండుగ కానుకగా ఈ సినిమా విడుదల కానున్నదని సోమవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకలా 'మర్దానీ 3' ఉంటుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ మాస్‌ని ఆకట్టుకునేలా ఉంది.

# ఫౌజీ బడ్జెట్ 700కోట్లు?



ప్రభాస్ 'ఫౌజీ' సినిమా బడ్జెట్ అక్షరాలా 700కోట్లట. ఆ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రముఖ బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి ఓ ఛానల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు. 'నాకు సంబంధించిన సన్నివేశాల చిత్రీకరణ కోసం ప్రత్యేకంగా నెలరోజుల క్రితం ట్రయల్ షూట్ నిర్వహించారు. అనుకోకుండా ఆ షూట్‌లో నా చేయి ఫ్రాక్చర్ అయ్యింది. దాంతో నెలరోజులు రెస్ట్ తీసుకున్నా. ఈ నెల చివరి నుంచి డేట్స్ ఇచ్చా. నాకోసం ప్రభాస్ తన డేట్స్ మార్చుకుని, ఈ నెల చివరి నుంచి నాతోపాటు ఆయన కూడా షూటింగ్‌లో పాల్గొనబోతున్నారు. అంత పెద్ద స్టార్ అలా చేయడం నాకెందుకో హార్ట్ టచింగ్‌గా అనిపించింది. 'ఫౌజీ' అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న సినిమా. ఈ ప్రాజెక్ట్‌కి దాదాపు రూ.700 కోట్లు ఖర్చు చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు' అని తెలిపారు మిథున్ చక్రవర్తి. ఇదిలావుంటే.. కొన్ని రోజుల క్రితం షూటింగులన్నింటికీ బ్రేక్ ఇచ్చేసి వెకేషన్ అంటూ ఇటలీ వెళ్లారు ప్రభాస్. మూడ్నాలుగు రోజుల్లో మళ్లీ ఆయన తిరిగి ఇండియా చేరుకోనున్నారు. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా నటిస్తున్న ది రాజాసాబ్, ఫౌజీ సినిమాలు చిత్రీకరణ దశలో ఉన్నాయి. ప్రభాస్ ఇండియా రాగానే వీటి షూటింగులపై క్లారిటీ రానుంది. మిథున్ మాటలను బట్టి ఆయన ముందు 'ఫౌజీ' సెట్‌లోకి ఎంటరవుతారని అర్థమవుతోంది.



# అందాల డోస్ మరింత పెంచిన దివి..

తెలుగు బిగ్ బాస్4 షో లో అడుగు పెట్టి దివి తనకంటూ మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంది. తన గేమ్ ప్లే తో అందరిని ఆకట్టుకుంటుంది. బిగ్ బాస్ ఫైనల్ కి అతిధిగా హాజరయిన చిరు దివిను ప్రశంసించటమే కాకుండా తన చిత్రంలో ఒక మంచి పాత్ర ఇస్తాను అని అన్నారు. మెగాస్టార్ అన్నమాట ప్రకారం 'గాడ్ ఫాదర్' లో దివికి ఒక మంచి పాత్ర కూడా ఇచ్చారు. ఆ సినిమా తరువాత దివి చిన్న చిన్న పాత్రలు చేస్తూ వచ్చింది. బిగ్ బాస్ ఇచ్చిన పాపులారిటీతో కొన్ని వీడియో సాంగ్స్, వెబ్ సిరీస్‌లో నటించింది దివి. అయితే ఏవి కూడా అనుకున్న రేంజ్‌లో మాత్రం గుర్తింపు తీసుకురాలేదు. అయితే తాజాగా అరకు దగ్గర వున్న లంబసింగి గ్రామ నేపథ్యంలో వచ్చిన సినిమా లో కథానాయికగా పోషించింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా దివి నెట్టింట షేర్ చేసిన ఫోటోస్ వైరల్ గా మారాయి. చీరకట్టులో బీచ్ లో ఈ ముద్దుగుమ్మ చేసిన రచ్చకు కుర్రకారు మంత్రముగ్ధులు అవుతున్నారు.



# ఏకంగా ముద్దే అడిగేశాడు..!

సినీ సెలబ్రిటీలు కూడా కొన్ని సార్లు విచిత్ర పరిస్థితులు ఎదుర్కొంటూ ఉంటారు. సోషల్ మీడియా ద్వారానో లేదంటే పలు ఇంటర్వ్యూలలోనో తమకి ఎదురైన చేదు అనుభవాల గురించి వివరిస్తూ ఉంటారు. నటి మాళవిక మోహనన్‌కి కూడా విచిత్ర పరిస్థితి ఎదురైందట. ఇటీవల ఈ అమ్మడు హాట్ కామెంట్స్ చేస్తూ వార్తలలో నిలుస్తూ ఉన్నారు. ఓ ఇంటర్వ్యూలో దక్షిణ భారత సినిమా దర్శక నిర్మాతల ఆసక్తి గురించి మాట్లాడుతూ వారు నాభిపై ఎక్కువ ఫోకస్ పెడతారని, నాభిని జూమ్ చేసి చూపిస్తారని, క్లోజప్ షాట్‌లు తీస్తారని అది చాలా ఇబ్బందిగా ఉంటుందని పేర్కొంది. అలానే తనతో, తన స్నేహితులతో ఇబ్బందికరంగా ప్రవర్తించడం గురించి ఓపెన్ అయింది. ముంబయిలో ఓ రోజు రాత్రి నా స్నేహితులతో కలిసి లోకల్ ట్రైన్‌లో జర్నీ చేస్తుండగా, ఆ సమయంలో మేము కాకుండా ఆ కంపార్ట్‌మెంట్‌లో ఎవరు లేరు ..ఆ టైంలో ఓ వ్యక్తి అందులోకి వచ్చేందుకు యత్నించాడు. కంపార్ట్‌మెంట్ వద్ద ఉన్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అంటూ సైగలు చేయడంతో నేను, నా ఫ్రెండ్స్ భయపడ్డాం. మాకు ఏం చేయాలో అర్థం కాక వణికిపోయాం. దాదాపు 10 నిమిషాల తర్వాత వేరే స్టేషన్ రాగానే అక్కడ కొంతమంది ప్రయాణికులు మా కంపార్ట్‌మెంట్‌లో ఎక్కారు. అప్పుడు మేము ఊపిరి పీల్చుకున్నాం అని మాళవిక చెప్పుకొచ్చింది. 21 ఏళ్లకే హీరోయిన్‌గా కెరీర్ మొదలు పెట్టిన తాను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో లుక్స్ పరంగా విమర్శలు ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చింది. హీరోయిన్స్ బొడ్డు మీదే ఎక్కువగా ఫోకస్ పెడతారు అంటూ కామెంట్స్ చేసింది.. హీరోయిన్స్ కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫొటోలని సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు అంటూ మాళవిక కామెంట్స్ చేసింది. మాళవిక ప్రభాస్ లేటెస్ట్ మూవీ 'ది రాజాసాబ్'తో తెలుగులోకి ఎంట్రీ ఇస్తున్నారు.



# భార్యలకి రోగాలు వస్తే, విడాకులు ఇస్తున్న భర్తలు..

నాగచైతన్య, సమంతలు ప్రేమించి పెళ్లి చేసుకొని టాలీవుడ్ బెస్ట్ పెయిర్స్‌లో ఒకరిగా నిలిచారు. ఎంతో అన్యోన్యంగా ఉండే ఈ జంట ఊహించని విధంగా కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకున్నారు. ప్రస్తుతం ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు.అయితే విడాకుల ప్రకటన తర్వాత చై, సామ్ అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు లేదు నాగచైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా పెద్ద యుద్ధమే చేస్తున్నారు. ఒక్కోసారి సమంత.. నాగ చైతన్యది తప్పు అన్నట్టు ఇన్‌డైరెక్ట్ కామెంట్స్ చేసింది. తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ కామెంట్స్ చేస్తుంది. కాని నాగ చైతన్య ఎప్పుడు మాట్లాడింది లేదు. అయితే సమంత, నాగ చైతన్య విడాకులకి కారణం ఇప్పటి వరకు ఎవరికి తెలియదు. వీరిద్దరు విడిపోవడానికి ఖచ్చితమైన కారణాలు వెల్లడించకపోవడంతో అనేక ఊహాగానాలు నెట్టింట చక్కర్లు కొడుతూ ఉంటాయి. తాజాగా సమంత లైక్ వివాదం రగిల్చింది అనే చెప్పాలి. వైవాహిక బంధాలు విచ్ఛిన్నం కావడంపై వచ్చిన ఒక సోషల్‌మీడియా పోస్ట్‌ను సమంత లైక్ చేయడంతో ఇప్పుడు వారి విడాకుల విషయం హాట్ టాపిక్ అయింది. సమంత లైక్ చేసిన పోస్ట్ సారాంశం చూస్తే..అనారోగ్యంతో ఉన్న భార్యను వదిలించుకోవడానికే భర్తలు మొగ్గు చూపుతున్నారనేది ఆ పోస్ట్ కాన్సెప్ట్. జీవిత భాగస్వామి తీవ్ర అనారోగ్యానికి గురైతే, ఆ భర్త భార్యను వదిలేయడానికి ఇష్టపడుతున్నాడు. అయితే, మహిళలు మాత్రం భర్త ఆరోగ్యం బాగోకపోయినా అతడిని విడిచిపెట్టాలని ఏ మాత్రం అనుకోవడం లేదు. సర్వే ప్రకారం కూడా ఇది రుజువైంది. భార్యతో ఎమోషనల్ అటాచ్‌మెంట్ లేకపోవడం వల్లే భర్త ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నాడని సర్వేలో తెలియజేయగా, ఆ పోస్ట్ ని సమంత లైక్ చేయడంతో సోషల్ మీడియాలో వారి విడాకుల విషయం చర్చనీయాంశం అయింది. కొందరు నెటిజన్స్..సమంతకి మయోసైటిస్ అని తెలియడం వల్లనే నాగ చైతన్య విడాకులు ఇచ్చాడని, సమంత ఇప్పుడు దానిని ఇలా ఇన్‌డైరెక్ట్‌గా తెలిపిందని కామెంట్ చేస్తున్నారు.


Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com